నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 22, జనవరి 2024 8 పేజీలు





## బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యం

- స్థానిక సంస్థల అభివృద్ధికి కృషి చేస్తాం
- గత పాలనలో రాష్ట్రం అప్పులపాలైంది
- ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



2లో...



## ముగియవస్తున్న సర్పంచ్‌ల

# పదవీ కాలం

- ఎన్నికల నిర్వహణపై కొరవడిన స్పష్టత
- బకాయి బిల్లులు ఇవ్వాలంటున్న సర్పంచ్‌లు
- ప్రత్యేక అధికారులను నియమించే అవకాశాలు
- లోక్‌సభ ఎన్నికల తరువాతే పంచాయితీ ఎన్నికలకు

ప్రభాతవార్త, సూర్యాపేట : గ్రామపంచాయితీ సర్పంచ్‌ల పదవీ కాలం ముగియ వస్తుంది. నెలలు గడిచి పదవీ కాలం రోజుల్లోకి వచ్చింది. ఇక ఏళ్ల మీద లెక్క పెట్టే సంఖ్యలోనే సర్పంచ్‌ల పదవీ కాలం ఉంది. ఈ నెల 31తో సర్పంచ్‌ల పదవీ కాలం ముగియనుంది. 2019లో గ్రామపంచాయితీలకు ఎన్నికలు నిర్వహించారు. మరో పది రోజుల్లో పదవీ కాలం ముగియనుండడంతో ప్రభుత్వం ఎన్నికలను ఇప్పట్లో నిర్వహించే దాఖలాలు కనుచూపు మేరలో కనిపించడం లేదు. లోక్‌సభ ఎన్నికల తరువాతే గ్రామపంచాయితీ, మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపాలిటీలు తదితర ఎన్నికలను నిర్వహించే అవకాశ ం కనిపిస్తుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సుమారు 45 రోజులు గడిచింది. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేసిన అనంతరమే ప్రజల్లోకి వెళ్లేందుకు కాంగ్రెస్ సిద్ధమవుతుంది. ఈ క్రమంలో ఎన్నికలను నిర్వహించే పరిస్థితులు కనిపించడం లేదు.

2వ పేజీలో...



## మేళ్లచెరువుకు ప్యాసింజర్ రైలు సౌకర్యం కల్పిస్తా : మంత్రి ఉత్తమ్

మేళ్లచెరువు జనవరి 21 ప్రభాతవార్త : మేళ్లచెరువు ప్రాంతానికి ప్రజల సౌకర్యార్థం త్వరలో ప్యాసింజర్ రైలు సౌకర్యం కల్పిస్తానని భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అ న్నారు. మేళ్లచెరువు మండలంలోని వేపలమాదారం గ్రామంలో రూ.40 లక్షల ఖర్చుతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయితీ కార్యాలయ భవనమును ఆదివారం భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ప్రారంభసభలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ మేళ్లచెరువులో రైలు ఎక్కితే హైద్రాబాద్‌లో దిగవచ్చని, హైద్రాబాద్‌లో రైలు ఎక్కితే మేళ్లచెరువులో దిగవచ్చని ఇలాంటి గొప్ప సౌకర్యాలను మేళ్లచెరువు ప్రజలకు త్వరలో కల్పిస్తానని హామీ ఇచ్చారు.

8లో...



## గుర్తింపు లేని వారిని గుర్తించి ప్రోత్సహిస్తే ప్రొద్బలంగా ఉంటుంది

### ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ చైర్మన్ నందమూరి




నల్లగొండ అర్బన్, జనవరి 21, ప్రభాతవార్త: కవులు, కళాకారులు, రచయితలు ఆయా రంగాలలో గుర్తింపుకు నోచుకోని వారిని గుర్తించి ప్రోత్సహిస్తే ప్రోద్బలంగా ఉంటుందని వారికి ఆదరణ దొరుకుతుందని ఆంధ్ర ప్రదేశ్ తెలుగు అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మిపార్వతి పేర్కొన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో పుడమి సాహితీ వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో పుడమి సాహితీ వేదిక ఐదో వార్షికోత్సవం సందర్భంగా పుడమి రత్న విశిష్ట సేవా పురస్కారాలు 2023 కార్యక్రమంలో ఆమె పాల్గొని ఆయా రంగాలలో ప్రతిభ కనపడుతున్న వారిని సత్కరించారు.

2లో...

## ఓటర్ నమోదు, సవరణ విజయవంతంగా పూర్తి చేయాలి : కలెక్టర్ ఎస్.వెంకటరావు



హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 21 ప్రభాతవార్త : సూర్యాపేట జిల్లాలో నూతన ఓటర్ల నమోదు, సవరణ కార్యక్రమం అధికారులు విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు అన్నారు.

8లో...

# ముగియవస్తున్న సర్పంచ్‌ల పదవీ కాలం

మొదటి పేజీ తరువాయి

గ్రామపంచాయితీలకు ఎన్నికలు నిర్వహించాలంటే పక్కా ప్రణాళికతో మూడు నెలల ముందుగానే కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలి. ఈపాటికి ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉంటుంది. నేటి వరకు ఎలాంటి కార్యాచరణ ప్రణాళిక రూపొందించకపోవడంతో ఎన్నికలు మరో ఆరు నెలల పాటు వాయిదా పడనున్నట్లు వివిధ పార్టీల నాయకులు అభిప్రాయపడుతున్నారు. పంచాయితీరాజ్ చట్టం ప్రకారం సర్పంచ్‌ల పదవీ కాలాన్ని పొడిగించే అవకాశం లేకపోవడంతో స్పెషల్ ఆఫీసర్లను నియమించేందుకే ప్రభుత్వం మొగ్గుచూపుతున్నట్లు కనిపిస్తుంది. ఆరు నెలల పాటు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగించి ఆ తరువాత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి పూర్తిగావించిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు ఆ పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా రెండు గ్యారెంటీలను ఇప్పటికే అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. మరో నాలుగు గ్యారెంటీలను 100 రోజుల్లోపు పూర్తిగావించి ప్రజల ముందుకు వెళ్లి ధైర్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించేందుకు కాంగ్రెస్ పక్కా వ్యూహంతో ముందుకు వెళ్తుంది. అందులో భాగంగానే ప్రజాపాలనను నిర్వహించి ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించిన సంగతి తెలిసిందే. మహాలక్ష్మి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, దివ్యాంగులకు ఫించన్లు, కౌలు రైతులకు సంవత్సరానికి రూ. 15 వేలు, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, తెలంగాణ అమరవీరులకు ఇళ్ల స్థలాలు, ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు, దివ్యాంగులకు ఫించన్ల పెంపు తదితర పథకాలకు ప్రజాపాలనలో ధరఖాస్తులు స్వీకరించారు. పెద్ద సంఖ్యలో ధరఖాస్తులు రావడంతో ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను కూడా అధికారులు యుద్ధప్రాతిపదికన పూర్తి గావించిన సంగతి తెలిసిందే. ఇక విచారణ చేపట్టి అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసే పనిలో ప్రభుత్వం, అధికారులు నిమగ్నమయ్యారు. నిధులు సమకూర్చుకుని సదరు గ్యారెంటీ పథకాలు అర్హులందరికీ అందజేసి ధైర్యంగా ప్రజల ముందుకు వెళ్లి ఓట్లు అడిగేందుకు ప్రభుత్వం సమాయాత్తమవుతుంది. ఈ పథకాల అమలుతో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపాలిటీ, సింగిల్‌విండో తదితర ఎన్నికల్లో సైతం ఆధిపత్యాన్ని నిలుపుకునే దిశగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులను పార్టీ అధిష్టానం సిద్దం చేస్తుంది. ఇప్పటికే గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పదవుల్లో ఉన్న నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టి పోటీనిచ్చి మెజార్టీ సర్పంచ్‌లు, ఎంపిపిలు తదితర పదవులను గెలుచుకునేందుకు కాంగ్రెస్ సమాయాత్తమవుతుంది. ప్రస్తుత పరిస్థితులను గమనిస్తే స్థానిక సంస్థల ఎన్నికలు మాత్రం లోక్‌సభ ఎన్నికల తరువాతే జరగనున్నాయి. వివిధ పార్టీల అగ్రనాయకులు సైతం లోక్‌సభ ఎన్నికలపైనే దృష్టిసారించారు. వరుస సమావేశాలు నిర్వహిస్తూ లోక్‌సభ ఎన్నికలకు సమాయాత్తమవుతున్నారు. ఇదిలా ఉండగా పదవీ కాలం రోజుల్లో పడడంతో సర్పంచ్‌లు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. రెండు సంవత్సరాలుగా బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారు. అప్పులు తెచ్చి పనులు చేస్తే బిల్లులు రాకపోవడంతో పదవీ కాలం ముగిసిన తరువాత తమ పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక అధికారుల పాలన అమలు చేస్తే బిల్లులు వచ్చేదెలా అని వాపోతున్నారు. మరో ఆరు నెలలు సర్పంచ్‌ల పదవీ కాలం పెంచాలని కోరుతున్నప్పటికీ సాధ్యపడే పరిస్థితి కనిపించడం లేదు. ఈ క్రమంలో అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేపట్టగా వడ్డీ పెరిగి మరింత అప్పులపాలవుతున్నామని సర్పంచ్‌లు అంటున్నారు. స్మశానవాటికలు, సెగ్రిగేషన్ షెడ్లు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, సిసి రోడ్లు, గ్రామపంచాయితీ భవనాలు తదితర అభివృద్ధి పనులు చేపట్టి పూర్తిగావించారు. కొంత మొత్తంలో బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. సదరు బకాయి బిల్లులు పదవీ కాలం ముగిసేలోపే చెల్లించాలని సర్పంచ్‌లు కోరుతున్నారు. గ్రామపంచాయితీ ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం నేటికీ స్పష్టత ఇవ్వకపోవడంతో స్పెషల్ ఆఫీసర్లను ప్రభుత్వం నియమిస్తుందనే నిర్ణయానికి సర్పంచ్‌లు వచ్చారు. ఈ నేపథ్యంలో బకాయిపడ్డ బిల్లులు చెల్లించాలని సర్పంచ్‌లు ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులకు వినతిపత్రాలు కూడా అందజేశారు. బిల్లులు చెల్లించేందుకు కృషి చేస్తామని మామీ కూడా ఇచ్చారు. పదవీ కాలం రోజుల్లో పడిన నేపథ్యంలో బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారు. స్పెషల్ ఆఫీసర్ల పాలన ప్రవేశపెట్టేలోపే బకాయిపడ్డ బిల్లులు చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పరిస్థితులను గమనిస్తున్న సర్పంచ్‌లు పదవీ కాలం పొడిగింపుపై ఆశలు వదులుకున్నారు.

## గుర్తింపు లేని వారిని గుర్తించి ప్రోత్సహిస్తే ప్రొద్భలంగా ఉంటుంది



మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుడమి సాహితీ సేవలు అభినందనీయమని గత ఐదు సంవత్సరాలుగా 200 మందికి పురస్కారాలు అవార్డులు అందించడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. పుడమి సాహితీ వేదిక జాతీయ అధ్యక్షులు చిలుముల బాల్‌రెడ్డి మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో గత కొన్న సంవత్సరాల నుండి కవులను కళాకారులను సత్కరించుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. ఇప్పటివరకు రెండు వేల మంది కళాకారులను సత్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుత్తామోహన్ రెడ్డి, పిఆర్‌టియు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, రాజకీయ నాయకురాలు, కుమారి కర్నె శిరీష (అలియాస్ బర్రెలక్క) జనమేత్రీ ఫౌండేషన్ అధ్యక్షులు యండి మునీర్ అహమ్మద్ షరీఫ్, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ రైతు అవార్డు గ్రహీత ఇటిక్యాల జగన్‌మోహన్‌రెడ్డి పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు,గార్లపాటి ఉమాకర్‌రెడ్డి, పిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శి, పర్వతి సత్యనారాయణ, అప్పినపల్లి భాస్కరచారి, మాజీ ఐఏఎస్ చొల్లేటి ప్రభాకర్, గాయం నారాయణరెడ్డి, వాటికి రాంరెడ్డి, పెరుక రాజు, ఎజ్జు మల్లయ్య, మాగంటి ప్రసాద్, చలమల హైమావతి, శివలీల తదితరులు ప్రముఖులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యం





- స్థానిక సంస్థల అభివృద్ధికి కృషి చేస్తాం
- గత పాలనలో రాష్ట్రం అప్పులపాలైంది
- ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

***చింతలపాలెం జనవరి 21 ప్రభాతవార్త :***

బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి పూర్తిగా శూన్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలపరిధిలోని రెబల్లె గ్రామంలో గ్రామపంచాయితీ భవనం శంకుస్థాపన కార్యక్రమంలో, య ర్రకుంట తండాలోని గ్రామపంచాయితీ భవ నం ప్రారంభోత్సవం, పులిచింతల ప్రాజెక్ట్ కాలనీ గ్రామంలో రూ.80లక్షల వ్యయంతో చేపట్టే సిసి రోడ్ల శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలలో ఆయన పాల్గొ న్నారు. అంతకుముందు ఆయా గ్రామాలలో నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పాలకుల పాలనలో రాష్ట్రం పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. ప్రజాసేవే మార్గంగా.. ప్రజలకు సంక్షేమ పథకాలు అందిచడమే ధ్యేయంగా కాంగ్రెస్‌పార్టీ అడుగులు వేస్తుం దన్నారు. సాగునీటి రంగానికి అధిక ప్రాదాన్యత ఇస్తామని, అలాగే స్థానిక సంస్థలకు నిధుల పరంపర కొనసాగు తుందని స్పష్టం చేశారు. సమావేశం అనంతరం కళ్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన చెక్కులను లబ్దిదారులకు అందించారు. ఆయా కార్య క్రమాలలో మండలపార్టీ అధ్యక్షుడు కొండారెడ్డి, ఇంద్రా రెడ్డి, సర ్పంచ్‌లు ఇనుపకుతికల నర్సింహమూర్తిశర్మ, వంకుడోతు బుజ్జి, కొమ్ము గురవయ్య, ఆర్డీవో జగదీష్‌రెడ్డి, కోదాడ డీఎస్‌పి సురేష్ యాదవ్, తహసిల్దార్ సురేందర్‌రెడ్డి అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**చిట్యాల రూరల్, జనవరి 21, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన సిందె ఆంజనేయులు (40) గుండెపోటుతో మృతి చెందాడు. ఆదివారం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. అనంతరం రూ.16వేలు నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఉప సర్పంచ్ రాచమల్ల జానయ్య, మండల కాంగ్రెస్ నాయకులు నాగంపల్లి శ్యాం, అర్రూరీ రాములు, సాపిడి రామకృష్ణ, ధర్నె శ్రీనివాస్, నాగులాగాని శ్యామ్‌సుందర్, సాపిడి శ్రీను, బేంబిరి శ్రీనివాస్, అర్రూరి శ్రీను, పవన్, నర్సింహ్మా, శేఖర్, మల్లయ్య, తదితరులు ఉన్నారు.

## సిఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డికి ఉరుమడ్లతో బంధుత్వం

**చిట్యాల రూరల్, జనవరి 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సలహాదారుడుగా మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డి ఆదివారం నియమితులయ్యారు. నరేందర్‌రెడ్డి చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామ అల్లుడు. ఆగ్రామానికి చెందిన గుత్తా మధుసూదన్‌రెడ్డి కూతురు విజయలక్ష్మిని నరేందర్‌రెడ్డి వివాహం చేసుకున్నారు. బంధువుల కుటుంబాలలో జరిగే వివాహ, శుభకార్యక్రమాలకు ఆయన హాజరయ్యేవారు. దీంతో నరేందర్‌రెడ్డి సిఎం సలహాదారుడుగా నియామకం కావటంతో ఆ గ్రామస్తులు, బంధువులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సోమ నర్సయ్య

**నేరేడుచర్లటౌన్ జనవరి 21 ప్రభాతవార్త;** వార్త జాతీయ దినపత్రిక క్యాలెండర్‌ను ఆదివారం సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్ ్స అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్త దినపత్రిక ప్రతినిత్యం ప్రజా సమస్యలను వెలికి తీస్తూ పరిష్కారానికి కృషి చేస్తుందని, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా వార్త దినపత్రిక యాజమాన్యం, విలేకరులు పనిచేస్తున్నారన్నారు. నూతన సంవత్సరం క్యాలెండర్‌ను సమగ్ర సమాచారంతో చక్కగా ముద్రించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త ఉప్పల కృపాకర్, హుజూర్‌నగర్ ఆర్సీ ముచ్చర్ల గోపాలకృష్ణ, నేరేడుచర్ల రిపోర్టర్ తడకమళ్ల నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మేళ్లచెరువుకు ప్యాసింజర్ రైలు సౌకర్యం కల్పిస్తా : మంత్రి ఉత్తమ్

మొదటి పేజీ తరువాయి



ప్రజాపాలన, అభయహస్తం, ఆరు గ్యారంటీపథకాలకు వచ్చిన అన్ని దరఖాస్తులను పరిశీలించి అర్హులందరికీ న్యాయం చేస్తామన్నారు. ప్రజలందరికీ మేలు చేయడం కోసం, ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించడంకోసం గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి చేయడంకోసం రాత్రింబగళ్లు ప్రత్యేక శ్రద్ధతో పని చేస్తామ ని అన్నారు. ప్రభుత్వ, ప్రజా సంక్షేమపథకాలు, ఆరు గ్యారంటీ పథకాలను సక్రమంగా ప్రజలకు అందజేసి నియోజకవర్గ ప్రజల రుణం తీరు ్చకుంటానన్నారు. గత ంలో ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా ఉన్న సమయ ంలో వేలాదికోట్ల రూపాయల నిధులతో మేళ్లచెరువు మండలంలో అనేక విధాలుగా అభివృద్ధి చేశామని వివరించారు. బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాని ్న, అన్ని ప్రభుత్వ శాఖలను అప్పులపాలు చేశారని ఆవేదన వ్యక ్తం చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఉత్తమ్ గ్రామంలోకి రాగానే గ్రామప్రజలంతా అఖండ స్వాగతం పలికారు. తొలుత జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్, తహసిల్దార్ జ్యోతి, ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, సర్పంచ్ సోమనబోయిన సునిత బాలరాజు, కార్యదర్శి పందిళ్లపల్లి గురవారెడ్డి, ఉపసర్పంచ్ షేక్ మస్తాన్, ప్రజాప్రతినిధులు బోగాల మోహన్‌రెడ్డి, మర్ల వీరయ్య, బత్తుల శ్రీను, సులోచన, హైమావతి, పుష్పవతి, జమాల్‌బి, లక్ష్మిబాయమ్మ, కోటిరెడ్డి, మన్సూర్‌అలీ, వీరమ్మ, ఆదాం, వెంకయ్య, రామకృష్ణారెడ్డి, రామారావు, సుభానీ, సాదం వెంకన్నతో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పలు గ్రామాల ముఖ్య నాయకులు,

# స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన బిఆర్ఎస్ పార్టీ





**- నిరంకుశ నియంతృత్వ పాలన పోయింది- ప్రజాపాలన వచ్చింది**

**- గత ప్రభుత్వం సహకరించకున్నా 25 గ్రామపంచాయితీ భవనాలు నిర్మించాం**

**- నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని**

**మఠంపల్లి జనవరి 21 ప్రభాతవార్త :** దశాబ్దకాలంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర ్యం చేసి సర ్పంచ్‌లకు నిధులులేకుండా చేసిన పనులకు బిల్లులు రాక అనేక ఇబ ్బందులకు గురి చేసిందని నిరంకుశ నియంతృత్వ పాలన పోయి, ప్రజాపాలన వచ్చిందని భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కాల్వపల్లి, పాతదొనబండతండాలలో గ్రామపంచాయితీ, అంగన్‌వాడీ భవనాలు, లాలితండాలో గ్రామపంచాయితీ భవనం ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లో జరిగిన సభలలో మాట్లాడు తూ సిఎస్ఆర్ నిధులతో కాల్వపల్లి, పాతదొనబండతండాలలో రూ.25 లక్షలతో గ్రామపంచాయితీ, రూ.13 లక్షలతో అంగన్‌వాడీ భవనం నిర్మించ డం జరిగిందని, లాలితండాలో రూ.20లక్షల ఎన్ఆర్ఎస్ నిధులతో గ్రామపంచాయితీ భవనం నిర్మించడం జరిగిందన్నారు. ఆయా గ్రామపంచాయితీలకు కావలసిన మౌలిక వసతులకు ఒక్కొక్క గ్రామపంచాయితీకి రూ.1లక్ష 50వేలు, రూ.3లక్షల 50వేలతో గ్రామపంచాయితీకి వెళ్లేందుకు సిసి రోడ్డు నిర్మాణం, లాలితండ గ్రామపంచాయితీకి రూ.5 లక్షలతో ప్రహరీ నిర్మించేందుకు నిధులు కేటాయిస్తానని హామీఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర ్పడిన 10 ఏళ్ల కాలంలో స్థానికసంస్థలు, మున్సిపాల్టీలు, జిల్లా పరిషత ్‌లను గత పాలకులు నిర్వీర్యం చేశారన్నారు. ఇటీవల కెటిఆర్ మాట్లాడుతూ సర్పంచ్‌ల కష్టాలు తీర్చా లని అంటున్నారని వారి పాలనలో సర ్పంచ్‌లను ట్రాక్టర్లు కొనుగోలు చేయించి ఎమ్మెల్యేలు కంపెనీల దగ్గర కమీషన్లు తీసుకున్నారన్నారు. గత పాలనను పీడకలగా మర్చిపోవాలని తమ పాలనలో భూకబ్జాలు, అక్రమ కేసులు ఉండవన్నారు. ప్రజలు సంతోషంగా జీవించేందుకు సుపరిపాలన అందిస్తామని అన్నారు. 15రోజుల్లో అమరవరం లిఫ్ట్ మరమ్మతు చేయించి రైతులకు సాగు నీరందించే విధంగా తగు చర్యలు తీసుకంటామని ఆన్నారు. ఈ కా ర్యక్రమాలో గ్రామసర్పంచ్ మాలోతుసుజాత సక్రునాయక్, బాణోతు విజయబాలానాయక్, బాణోతు బోడి రమేష్, ఎంపిపి ముడావత్ పార్వతి, జడ్‌పిటిసి జగన్‌నాయక్, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు భూక్య మంజీనాయక్, సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, ఆదూరి కిశోర్‌రెడ్డి, సయ్యద్ బిబికుతుబ్, పిఏసిఎస్ చైర్మన్ రాంచం ద్రయ్య, బాబు, తన్నీరు మల్లికార్జున్, బీముడు, పిచ్చిరెడ్డి, యల్లారెడ్డి, మహేష్‌గౌడ్, హనుమంతుగౌడ్, కరుణాకర్‌రెడ్డి, కోలపూడి జోజి, జానీపాషా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నరు.

# ఓటర్ నమోదు, సవరణ విజయవంతంగా పూర్తి చేయాలి - కలెక్టర్ ఎస్.వెంకటరావు



**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 21 ప్రభాతవార్త :** సూర్యాపేట జిల్లాలో నూతన ఓటర్ల నమోదు, సవరణ కార్యక్రమం అధికారులు విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లో మంత్రి కార్యాలయంలో నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి పూలమొక ్కను బహుకరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో నూతన ఓటర్ల నమోదుతోపాటు ఓటర్ సవరణ కార్యక్రమం చురగ్గా సాగుతుందన్నారు. జిల్లాలో రెండురోజులపాటు జరిగే సమ్మరీ రివిజన్ 2024 కార్య క్రమంలో ఓటర ్ల సవరణకు స్వచ్చందసంస్థలు, పార్టీలు సహకరించాలని కోరారు. జిల్లాలోని 1201 పోలింగ్ కేంద్రాలలో పరిధిలో తహసిల్దార్, రెవిన్యూ, బిఎల్‌వోలు ఈ సవరణ కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఓటర్ల జాబితాపై ఏమైనా అభ్యంతరాలుంటే తెలియజేయాలన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని 308 పోలింగ్ కేంద్రాలలో ఫాం-6 ద్వారా 98, ఫాం-7 ద్వారా 218, ఫాం-8 ద్వారా 93 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఓటర్ నమోదు కోసం డిగ్రీ పూర్తి చేసి మూడు సంవత్సరాలు నిండిన వారు ఫాం -18 ద్వారా ఆన్‌లైన్‌లోగానీ నేరుగా కానీ దరఖాస్తు చేసుకో వాలని కోరారు. గతంలో ఓటర్‌గా ఉన్నవారు సైతం మళ్లీ దరఖాస్తు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదుకోసం ఫిబ్రవరి 6 చివరి తేది అని తెలిపారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి జనవరి 21 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్ కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేతనాలు ఇప్పించాలని మంత్రికి మెప్మా ఆర్పీల వినతి



**హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 21 ప్రభాతవార్త**

పెండింగ్‌లోఉన్న ఆరునెలల వేతనాలు మంజూరు చేసి ఆదుకోవాలని మెప్మా ఆర్పీలు నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి పూల బోకె అందించి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో 38 మంది ఆరీ ్పలకు ఆరు నెలలుగా వేతనాలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వేతనాలు ఇప్పించి కుటుంబాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బండారు శ్రీదేవి, విజయలక్ష్మి, హేమలత, జ్యోతి, ఝాన్సీ, ఆదిలక్ష్మి, విజయ తదితరులున్నారు.

# తల్లికి అంతిమ సంస్కారాలు చేసిన కుమార్తె

**అన్నీ తానై... మాతృరుణం తీర్చుకున్న కుమార్తె**

**అంత్యక్రియలు నిర్వహించిన కూతురు**



**చిట్యాల రూరల్, జనవరి 21, ప్రభాతవార్త:** మగ సంతానం లేకపోవడంతో కన్న తల్లికి కుమార్తె అంత్యక్రియలు నిర్వహించిన ఘటన చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన చొల్లేటి దేవేంద్ర కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్న దేవేంద్ర (54) ఆదివారం మృతి చెందింది. మృతురాలి భర్త యాదయ్య సుమారు 30ఏళ్ళ క్రితమే మృతి చెందగా తన ముగ్గురు కుమార్తెలు శైలజ, అశ్విని, సోని ఉన్నారు. ఆమెకు కుమారులు లేకపోవడంతో రెండో కుమార్తె అశ్విని కొడుకు పాత్ర పోషించి, పుట్టెడు దు:ఖంతో అన్నీ తానై ముందు నడిచి అంత్యక్రియలు నిర్వహించి, మాతృరుణం తీర్చుకుంది. ఆమెను చూసిన గ్రామస్తులు బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు.

# బిజెపి జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన డా. నాగం వర్షిత్‌రెడ్డి

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

*నల్లగొండ అర్బన్, జనవరి 21, ప్రభాతవార్త:*

నల్లగొండ జిల్లా నూతన అధ్యక్షులుగా డా. నాగం వర్షిత్‌రెడ్డి ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా కార్యాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి చేతుల మీదుగా నూతన అధ్యక్ష పదవి బాధ్యతలు స్వీకరించారు. నూతన అధ్యక్షునికి పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డా. నాగం వర్షిత్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని వెల్లడించారు. నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతను అప్పగించిన రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి రాష్ట్ర నాయకులకు జిల్లా పార్టీ నాయకులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఎలాంటి రాజకీయ బ్యాక్ గ్రౌండ్ లేని నాకు పార్టీ జిల్లా అధ్యక్ష పదవి రావడం బిజెపిలోనే సాధ్యమని, దానికి సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఏపార్టీ అధికారంలో ఉన్న కేంద్రంలో మరోసారి బిజెపి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి తీసుకువచ్చేందుకు కార్యకర్తల అందరిని మమేకం చేసుకుంటూ మేరా బాత్ సబ్సే మజ్బూత్ అనే నినాదంతో బూతు స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తు పార్టీని ముందు కొనసాగించడానికి మీ సహాయ సహకారాలు కూడా ఎంతగానో ఉండాలని పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసంవెంకటేశ్వర్లు మాట్లాడుతూ త్వరలో జరగనున్న



పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి రాష్ట్రంలో డబుల్ డిజిట్ స్థానాలను సాధిస్తుందన్నారు. బిజెపిలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఇంచార్జి ప్రదీప్‌కుమార్, కిసాన్‌మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహరెడ్డి, చింతా ముత్యాల్‌రావు, పోతేపాక సాంబయ్య, దాసోజు యాదగిరిచారి, బోగరి అనిల్‌కుమార్, నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, ఫకీరు మోహన్‌రెడ్డి, పాశం శ్రీనివాస్‌రెడ్డి, పోతేపాక లింగస్వామి, కంకణాల నాగిరెడ్డి, బొజ్జనాగరాజు, రావిరాలవెంకటేశ్వర్లు, పల్లె ప్రకాష్, గడ్డం మహేష్, పెరిక ముని కుమార్, శాంతి స్వరూప్,కనకయ్య, నెవెర్స్ నీరజ్, దేవి, కాశమ్మ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠ్య పుస్తకాలలో సాలార్ జంగ్ జీవిత చరిత్రను చేర్చాలి: మున్సిపల్ ఇంచార్జి చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్

*నల్లగొండ అర్బన్, జనవరి 21, ప్రభాతవార్త:*



తెలంగాణ రెవిన్యూ సంస్కరణ ప్రధాత సాలార్‌జంగ్ మీర్ తురబ్ ఖాన్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని, దీని ద్వారా బావితరాల వారికి సాలార్ జంగ్ చేసిన సేవలు తెలుస్తాయని మున్సిపల్ ఇంచార్జి చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం సాలార్‌జంగ్ మీర్ తురబ్ అలీఖాన్ 195వ జయంతి వేడుకలు ముస్లిం మైనార్టీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో బహదూర్‌ఖాన్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించారు. సాలార్ జంగ్ మీర్ తురబ్ అలీఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూత నిజాం హయాంలో హైద్రాబాద్ ప్రధానమంత్రిగా పనిచేసి అనేక సంస్కరణలతో రెవిన్యూ శాఖకి ఒక రూపం తెచ్చాడని కొనియాడారు. మైనార్టీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపుతుందని అన్నారు. ధరణి వల్ల నష్టం ఉందన్నారు. ఆనాడే సాలార్‌జంగ్ పేద ప్రజల కోసం చేసిన సేవ గొప్పదన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్‌లు మాతంగి సత్యనారాయణ, అమీర్, బషీరొద్దిన్, మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్స్ ఏంఏ నజీర్, అజాం, రియాజ్, మహమ్మద్, రాజీవుద్దీన్, ప్రకాష్, కట్టెల శివకుమార్, జాఫర్, హమీన్, తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ కోదండ రామాలయంలో ప్రారంభమైన రామనామ సంకీర్తన

*నాగార్జునసాగర్, జనవరి 21, ప్రభాతవార్త:*



రామనామ సంకీర్తనను ఆదివారం కోదండ రామాలయంలో ఆలయ అర్చకులు వెంకటశివకుమార్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. రామభక్త దండుతో ఆలయం మొత్తం జై శ్రీరామ్, జయరామ జయ జయ రామ అంటూ మార్మోగింది. సోమవారం రోజు జరగనున్న అయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని పైలాన్ కోదండ రామాలయంలో రామదండు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు తదితర కార్యక్రమాల కొరకు ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు వెంకటశివ కుమార్ శర్మ మాట్లాడుతూ దేవాలయంలో 22వ తేదిన ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నామని అన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ జరగనున్నదని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ కోదండ రాముని ఆశీస్సులు పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి, నాట్కో శ్రీను, నరసింహ రావు, హెడ్‌మాస్టర్ రాములు,గంజి శ్రీను, కేదారి నాగరాజు, ఎర్రబోయిన రాజు, చేతన్, వివేక్ వర్ధన్, అనిల్, గోపి, నాగరాజు, మల్లికార్జునరావు, వర్మ తదితర భక్త బృందం పాల్గొన్నారు.

# విగ్రహా ప్రతిష్ట వీక్షణకు హాలియా రామాలయంలో ఏర్పాట్లు

*హాలియా, ప్రభాతవార్త. జనవరి 21:*

అయోధ్య రామాలయంలో జరిగే బాలరాముని విగ్రహా ప్రతిష్ట కార్యక్రమాన్ని వీక్షించేందుకు సోమవారం హాలియాలోని రామాలయంలో అయోధ్య రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు అధ్వర్యంలో నిర్వాహాకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈసందర్భంగా అదివారం కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం ఉదయం 9 గంటల నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు, నిరంతరం తారక మంత్రం, హనుమాన్ చాలీసా ఫఠనం, వేద పండితులచే దంపతులను అయోధ్య నుండి వచ్చిన పూజిత అక్షింతలచే అశీర్వచనం, తీర్థ ప్రసాదాల వితరణ చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా సాయంత్రం హాలియా పురవీధులోల విజయోత్సవ శోభయాత్రను అంగరంగవైభవంగా నిర్వహించ నుననట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు గుర్రం ప్రభాకర్‌రెడ్డి, మన్నెం వెంకటేశ్వర్లు, గుర్రం సత్యనారాయణరెడ్డి, చలమల వెంకట్‌రెడ్డి, బొమ్మపాల కోటేష్, కాంసాని వెంకట్‌రెడ్డి, నోముల నరేష్, చ్ఛక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.





# రామాయణ ప్రవచన మహాయజ్ఞ కార్యక్రమం

*హాలియా, ప్రభాతవార్త. జనవరి 21:*



అయోధ్యలో శ్రీరాముని విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా హాలియాలోని రాజయోగ భగవద్గీత భక్త బృందం అధ్వర్యంలో అదివారం రామాయణ ప్రవచణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీరాముడు 14 సంవత్స రాల పాటు అరణ్యవాసం జరిపిన నేపధ్యంలో హాలియా పట్టణం లోని ప్రముఖ యోగా గురువు రాజుజీ అధ్వర్యంలో 14 రోజుల పాటు రామాయణం ప్రవచణ మహాయజ్ఞలో భాగంగా రామనామంతో కూడిన నగర సంకీర్తన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బాహాటం లక్ష్మి, కొత్తూరి పద్మ, కాకుమాను పద్మ, కర్ణ తిరుపతమ్మ, అనందం పద్మ, చందా లక్ష్మమ్మ, భాగ్యలక్ష్మి, నాగేశ్వర్‌రావు, పూర్ణ చందర్‌రావు, ప్రశాంత్, కొత్తూరు చినరామయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# బెడుదూరి వెంకట్‌రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*హాలియా, ప్రభాతవార్త. జనవరి 21:*



అనుముల మండలం మదారిగూడెం గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ బెడుదూరి వెంకట్‌రెడ్డి సతీమణి నాగలక్ష్మి ఇటీవల మృతి చెందడంతో అదివారం నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పరామర్శించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. అయన వెంట సర్పంచ్ కుందారపు సైదులు, గ్రామ అధ్యక్షుడు బొమ్మ సైదులు, అవుల వెంకటయ్య, అవుల సైదులు, మైనార్టీ నాయకుడు జానీ, అవుల శ్రీను, కుందారపు యాదయ్య, తవిటి సైదులు, తదితరులు ఉన్నారు.

# గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

*చౌటుప్పల్, జనవరి 21 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలంలో గ్రామాల్లో బెల్టు షాపులను ఏర్పాటు చేసి మద్యంను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ దేవేందర్ హెచ్చరించారు. చౌటుప్పల్ ఎసిపి మొగిలయ్య ఆదేశాల మేరకు గ్రామాల్లో మద్యం విక్రయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎవ్వరైనా అక్రమంగా మద్యం బెల్టు షాపులను నిర్వహించడం చట్టరిత్య నేరమన్నారు. బెల్టు షాపులు నిర్వహించే నిర్వాహకులతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో వారికి ఆదివారం అవగాహన కల్పించారు. గతంలో మద్యం బెల్టు షాపులు నిర్వహించి కేసులు నమోదు కాబడి తహాశీల్దార్ ముందు బైండోవర్ అయిన వారు ప్రస్తుతం బెల్టు షాపులు నిర్వహించి పట్టుబడితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. బెల్టు షాపులను నిర్వహించే వారి సమాచారంను వంద డయల్ చేసి తెలపాలని ఆయన కోరారు.

## రాష్ట్ర నాయకులను కలిసిన పిఏసిఎస్ చైర్మన్

నూతనకల్,21జనవరి,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని ఎర్రపహాడ్ ,పెదనెమిల గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దేశ్‌ముఖ్ జెన్నారెడ్డి ప్రతాపరెడ్డి, జెన్నారెడ్డి,వివేక్ రెడ్డిలను పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి ఆదివారం వారి నివాసాలలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం తన నియామకానికి సహాయ సహకారాలు అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెం కృష్ణారెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్లు కాసోజు మదనాచారి, పసుల వెంకన్న, నాయకులు గుగ్గం వెంకన్న, కాసోజు మధుచారి, రవి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలానికి రానున్న పలువురు ఎమ్మెల్యేలు

...సర్పంచ్ బొల్లెపల్లి అశోక్

నూతనకల్,21జనవరి,(ప్రభాతవార్త):



నేడు మండలంలోని బికుమళ్ల గ్రామంలోని రామాలయంలో అయోధ్య రామమందిరంలో నిర్వహించే బాలరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకుని గ్రామంలోని రామాలయంలో నిర్వహించే సహస్రార్చన పూజా కార్యక్రమానికి తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్, మాజీ మంత్రి రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ , దోర్నకల్ శాసన సభ్యులు రామచంద్ర నాయక్‌లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని స్థానిక సర్పంచ్ బొల్లెపల్లి అశోక్ తెలిపారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రామాలయంలో నిర్వహించే ఈ ప్రత్యేక పూజలకు ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు,గ్రామ పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

పెన్‌పహాడ్,21జనవరి,(ప్రభాతవార్త):



మండల కేంద్రానికి చెందిన యడవెల్లి సతీష్ భార్య స్వాతి గత 11 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, సతీష్‌తో కలిసి పెన్‌పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న తోటి స్నేహితులు రూ.25వేల ఆర్థిక సహాయాన్ని తన స్నేహితుడి కటుంబానికి ఆదివారం అందించారు. అంతకుముందు కుటుంబాన్ని పరామర్శించి స్వాతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ,ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో స్నేహితులు చిలువేరు ఉదయ్, ఒగ్గు గోపి కృష్ణ, పేరాల శేఖర్, అరె ప్రభాకర్, గండికోట అశోక్, షేక్ జానీ, బసనకర భిక్షం, సురుగు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# రుణ వసూళ్లలో నూరుశాతం లక్ష్యాన్ని సాధించాలి

త్రిపురారం,21జనవరి,(ప్రభాతవార్త):



రైతుల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్న సహకార సంఘాల పటిష్టతకు సహకరించాలని డిసిసిబి, డిసిఎంఎస్ డైరెక్టర్ ,త్రిపురారం పాక్స్ చైర్మన్ ధనావత్ జయరాం నాయక్ అన్నారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకా పరపతి సంఘాలలో స్వల్పకాలిక ,దీర్ఘకాలిక రుణాలు అందిస్తున్నందున వాటిని సకాలంలో చెల్లించి వడ్డీ రాయితీని పొందడంతోపాటు ,వాటి వసూళ్లలో నూరు శాతం లక్ష్యాలను సాధించాలన్నారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం అందించే స్వల్పకాలిక పంట రుణాలతోపాటు , వారి ఆర్థిక పరిపుష్టికి వ్యవసాయ అనుబంధ రంగాలైన గొర్రెలు, గేదెలు భూమి అభివృద్ధి పనులతో పాటు ట్రాక్టర్లకు నిర్ణీత కాలపరిమితికి లోబడి రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు చేపట్టిన చర్యలలో భాగంగా రుణవాయిదాల చెల్లింపులలో రైతులు సహకరించాలని అన్నారు. గడువు మీరిన రుణాలను వెంటనే చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు.మొండి బాకాయిల వసూళ్లలో తగదన్నారు. స్థానిక పాక్స్‌లో సుమారు 3200మంది సభ్యులు ఉన్నారని ,వారిలో 1157 మంది రైతులకు రూ.61785వేలు స్వల్పకాలిక రుణాను అందించి నట్లు తెలిపారు. రైతుల సేవలోనే సహకార సంఘాలు ముందుం టాయని వాటిలో భాగంగానే రైతులకు ఎరువులు, విత్తనాలు, ధాన్యం కొనుగోలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట సిఈవో కే. నర్సయ్య, ,సిబ్బంది నాంపల్లి సైదులు,తదితరులు ఉన్నారు.

# వేడుకలకు ముస్తాబైన శ్రీ కోదండరామచంద్రస్వామి ఆలయం

...నేడు ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు

త్రిపురారం,21జనవరి,(ప్రభాతవార్త):




ప్రపంచవ్యాప్తంగా హిందువులు చిరకాలంగా ఎదురు చూస్తున్న , వారి చిరకాల సహకారం సాకారమయ్యే ముహూర్తంలో అయోధ్యలో బాల రామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర సౌజన్యం తో మండల కేంద్రంలోని స్థానిక తీర్థ క్షేత్ర ఆధ్వర్యంలో శ్రీ కోదండ రామచంద్ర స్వామి ఆలయంలో ఈ నెల 22 సోమవారం ఉదయం 7గంటలకు స్థానిక భజన మండళ్ల సహకారంతో సంకీర్తన కార్యక్రమాలు, ఉదయం 9గంటలకు ఆలయంలో ఉత్సవ విగ్రహాలకు, మూలవిరాట్‌లకు పుష్పాలంకరణ,అష్టోత్తర శతనామార్చన, 10గంటలకు కళ్యాణ మండపంలో స్వామివారి చిత్రపటాలకు అష్టోత్తర శతనామార్చనలతో పాటు ప్రత్యే పూజలు నిర్వహించే ఎల్ఈడి భారీ స్క్రీన్ ప్రొజెక్టర్ల ద్వారా అయోధ్యలోని రామాలయ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాలు , అనంతరం అక్షింతల ఆశీర్వ చనాలు ఉంటాయని, నిర్వాహకులు తెలిపారు. స్వామివారి శోభాయాత్ర ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మర్రిగూడెంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని చైర్మన్ వలిశెట్టి పెద్ద వీరభద్రయ్య, సభ్యులు బాల్తి శ్రీనివాస్‌లు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం

-ఎమ్మెల్యే బాలు నాయక్

చింతపల్లి ప్రభాతవార్త:



గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం అని, గ్రామాల అభివృద్ధికి సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తానని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండలంలో ఆదివారం పలు గ్రామాలలో ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు, ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలు చేశారు. మండలంలోని తక్కళ్ళపల్లి, గొల్లపల్లి, రాయని గూడెం, తీదేడు, దేన్య తండా గ్రామాలలోని సిసి రోడ్లు, అంగన్వాడీ భవనం, గ్రామ పంచాయతీ భవనాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభ కార్యక్రమాలలో పాల్గొని మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను గ్యారెంటీగా అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గ్రామాల అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని గ్రామ ప్రజలను, కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరి భవాని పవన్ కుమార్, జడ్పీటీసీ కంకణాల ప్రవీణ్ వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ యాచారం యాదయ్య గౌడ్, సర్పంచుల ముచ్చర్ల యాదగిరి, దార్ల విశ్వనాథం, రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, ముద్దం సత్యమ్మ, కళమ్మ, ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, డిసిసి ఉపాధ్యక్షుడు దొంతం సంజీవ రెడ్డి, ఎరుకల వెంకటయ్య, మాజీ ఎంపీపీ రవి, మాజీ జెడ్పిటీసీ హరి నాయక్, ముద్దం రవీందర్ గౌడ్, కేశగోని రవీందర్ గౌడ్, పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోని సంపూర్ణ ఆరోగ్యం పొందాలి

-ఎమ్మెల్యే కుంభం

వలిగొండ ప్రభాతవార్త:

ఉచిత వైద్య శిబిరాన్ని పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యం పొందాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంఒలని మాందాపురం గ్రామంలో చావా ఫౌండేషన్ సౌజన్యంతో ఆర్కే హాస్పిటల్ ఆధ్వర్యంలో పల్లెపల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని, ప్రారంభించి, మాట్లాడుతూ.. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని చావా ఫౌండేషన్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆర్కే హాస్పిటల్ డాక్టర్ సీహెచ్.రాజ్‌కుమార్, డాక్టర్ సీహెచ్.అశ్లేషలు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా గ్రామీన ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలని లక్ష్యంతోనే పల్లెపల్లెకి వైద్యం కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ఈ శిబిరం 104వ శిబిరమని అన్నారు. ఈ శిబిరంలో దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిని గుర్తించి వారికి ఆర్కే హాస్పిటల్ 50 శాతం రాయితీపై మెరుగైన వైద్యం మందులు అందిస్తామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి, ఎంపీటీసీ మోదే నర్సింహా, ఎంపీపీ నూతి రమేష్ రాజు, జెడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి, స్థానిక ఉపసర్పంచ్ కసంగి స్వామి, అడ్వకేట్ సీహెచ్.సిద్ధిరాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన వారందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి: అర్డీఓ చెన్నయ్య

*మిర్యాలగూడ, జనవరి 21 ప్రభాతవార్త*

నిర్ణీత సమయంలోపు వయోజనులైన వారందరూ ఓటర్లుగా తమ ఓటుహక్కును నమోదు చేసుకోవాలని మిర్యాలగూడ అర్డీఓ బి.చెన్నయ్య అన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గ నిర్ధేశాల మేరకు ఈనెల 20,21 తేదీల్లో నిర్వహించిన ఓటర్ల నమోదు ప్రత్యేక శిబిరాల నిర్వహణలో భాగంగా అదివారం పట్టణంలోని స్థానిక బకాల్‌వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని అయన సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరంలో నూతన ఓటర్ల చేర్పులు, మార్పులు సవరణలు తదితరాంశములు స్థానిక బూత్‌స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి 1 నాటికి 18 నిండిన వయోజనలందరూ తమ సమీపంలోని బూత్‌స్థాయి అధికారుల వద్ద నేరుగా గాని, అన్‌లైన్ ద్వారా గాని ఫామ్-6 ద్వారా దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఈనెల 22 వరకు ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉన్నందున ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఓటర్ల నమోదుపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులు అధికారులకు



సహకరించాలన్నారు. అదే విధంగా నవంబర్ 1 2020లోగా డిగ్రీ, తత్సమాన ఉత్తీర్ణత పొందిన వారందరూ ఫామ్-18 ద్వారా అవసరమైన ధృవపత్రాలతో నేరుగా, అన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పారదర్శకమైన ఓటర్ల జాబితాకి అందరూ సహకరించాలన్నారు.

## దేశానికి రాజ్యాంగ స్ఫూర్తిని కల్పించాలి: జిల్లా అధ్యక్షులు సైదులు

*మిర్యాలగూడ రూరల్, జనవరి 21 ప్రభాతవార్త*

దేశానికి రాజ్యాంగ స్ఫూర్తిని కల్పించాలని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు అన్నారు. అదివారం మిర్యాలగూడ టీచర్స్ భవన్ టిఎస్‌యుటిఎఫ్ మహాసభ నిర్వహించగా ముఖ్యఅతిధిగా జిల్లా అధ్యక్షులు సైదులు హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి టిఎస్‌యుటిఎఫ్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. అనంతరం మండల కమిటి అధ్యక్షులుగా పాల్వాయి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా మలిగిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా వెంకటేశ్వర్లు, ప్రశాంతి, కోశాధికారిగా శ్రీనివాసచారి, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా జంగం సైదులులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోపబోయిన నాగమణి, బక్క శ్రీనివాసచారి, మోర్తాల శ్రీనివాస్‌రెడ్డి, చినవెంకన్న, పండిట్‌రెడ్డి, మంగ్లానాయక్, హరిణి, విజయ్‌కుమార్, శ్రీనివాస్‌రావు, సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణ నూతన కమిటిని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, జిల్లా అధ్యక్షులు సైదులు, రాష్ట్రసోషల్‌మీడియా కన్వీనర్ బక్కా శ్రీనివాసచారిల సమక్షంలో నూతన



కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుండా వేదశ్రీ, ప్రధానకార్యదర్శిగా కట్ల మధుసూదన్, ఉపాధ్యక్షులుగా ఎండి సాజిద్‌అలీ, ఉప్పల పద్మ, కోశాధికారిగా ఎస్.గిరి, కార్యదర్శిగా వరలక్ష్మి, మహిళా కన్వీనర్‌గా పేరం సైదమ్మలను ఎన్నుకున్నారు.

## అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ,జనవరి 21 ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి కొరకు పనిచేస్తున్న ప్రజాప్రభుత్వమని, అందులో అర్హత గల వారందరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. అదివారం స్థానిక ఎఅర్‌సి ఫంక్షన్‌హాల్‌లో మిర్యాలగూడ అర్డీఓ చెన్నయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను 196మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే బిఎల్అర్ మున్సిపల్‌చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న అరు గ్యారెంటిల అమలుతో పాటు,ప్రజోపకర పథకాలను అమలు చేయడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. నెలలోపే మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, పదిలక్షల వరకు అరోగ్యశ్రీ పథకం పెంపు లాంటి రెండు గ్యారెంటి అమలు చేసిందని, మిగిలిన వాటిని వంద రోజుల్లో పూర్తి చేస్తుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకు అందరూ సహకరించాలని, అందరి సహకారంతో ప్రజా సమస్యలను గుర్తించి రాజకీయాలకతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపడతామని, మేము



పాలకులుగా కాకుండా సేవకులుగా మాత్రమే ప్రజల సమస్యల పరిష్కారం కొరకు చేస్తామన్నారు. సమస్యలుంటే తమ ప్రజాభ వన్(ఎఎ ెమ్మెల్యేక్యా ంపుకార్యాలయం)కు రావచ్చన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరిబాబు, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, ఎంపిటిసిలఫోరం జిల్లా ప్రధానకార్యదర్శి బెజ్జం సాయి, గోదాల జానకిరాంరెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్అర్‌బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మందనపల్లిలో ఎమ్మార్పిఎస్ టీఎస్ నూతన కమిటీ

*ఆలేరు ప్రభాతవార్త:*

ఆలేరు మండల కేంద్రం మందనపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ నూతన గ్రామాస్థాయి కమిటీని ఆదివారం మండల అధ్యక్షులు బైరపాక సురేష్ అధ్యక్షతన కమిటీని వేసి మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశానుసారం కమిటీని వేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బైరపాక నాగరాజు మాదిగ, ఉపాధ్యక్షులు సంగి స్వామి మాదిగ హాజరయ్యారు. అనంతరం ఎమ్మార్పీఎస్ టీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా జంగా జానయ్య మాదిగ, గౌరవ అధ్యక్షులుగా పంగ లక్ష్మి నరసయ్య మాదిగ, ఉపాధ్యక్షులుగా సుంచు భాస్కర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా జంగా సుదర్శన్ మాదిగ, ఉపాధ్యక్షులుగా సుంచు భాస్కర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా జంగా సుదర్శన్ మాదిగ, కార్యదర్శిగా పంగ శ్రీధర్ మాదిగ, కోధశాధికారిగా పంగ కరుణాకర్ మాదిగ, యువసేన గ్రామ శాఖ అధ్యక్షులుగా చిరుమరి ప్రశాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధిగా దత్తారపు నరేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శిగా సుంచు రాములు మాదిగ ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువసేన నాయకులు ముద్దెపాక కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు పంగ దశరధ మాదిగ పాల్గొన్నారు.






## జిల్లాస్థాయి చెస్‌పోటీలను విజయవంతం చేయాలి

*మిర్యాలగూడ, జనవరి 21 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఈనెల 28న లయన్స్‌క్లబ్ మిర్యాలగూడ చైతన్య జనసేవా సంఘం దివ్యాంగ అధ్వర్యంలో కలకుంట్ల చెస్ అకాడమీ ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్-15 చెస్ పోటీల కరపత్రాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్), కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్‌లు అదివారం అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైతన్యజనసేవాసంఘం దివ్యాంగుల అధ్యక్షులు కోల సైదులుముదిరాజ్, అకాడమీ డైరెక్టర్, కోచ్ వరప్రసాద్, అకాడమీ సభ్యులు మహమూద్, సతీష్, సుధాకర్, లయన్స్‌క్లబ్ ప్రధానకార్యదర్శి రాంబాబు, నాగునాయక్, బాలాజీనాయక్, చత్రపతినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు

*మిర్యాలగూడ, జనవరి 21 ప్రభాతవార్త*



నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ టూటౌన్ ఎస్‌ఐ కృష్ణయ్య అన్నారు. అదివారం మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి అదేశాల మేరకు టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నెంబర్‌ప్లేట్ లేకుండా నడుపుతున్న 14 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ నెంబర్‌ప్లేట్ లేకుండా వాహనాలను నడుపుతున్న వారికి కౌన్సిలింగ్‌తో పాటు వాహనాలకు జరిమానా విధించినట్లు తెలిపారు. పట్టణ వాహనదారులందరూ ఖచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. అన్ని రకాల ధృవపత్రాలు వెంట ఉంచుకోవాలని, లేని ఎడల వారిపై తగిన చర్యలు తీసుకుంటాన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ రాంబాబు, ఎఎస్‌ఐ చంద్రయ్య, సిబ్బంది బిక్కునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విశిష్ట సేవ పురస్కారం అందుకున్న బీసు చందర్ గౌడ్

*ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:*

ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో పుడమి సాహితీ వేదిక రి.నెం.668/2020 తెలంగాణ వారి ఆధ్వర్యంలో పుడమి సాహితీ వేదిక 5వ వార్షికోత్సవం సందర్భంగా ఆత్మకూరు(ఎం) పట్టణానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్‌కి విశిష్ట కళారత్న సేవ పురస్కారం నందమూరి తారక రామారావు సతీమణి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు అకాడమీ చైర్మన్ లక్ష్మీ పార్వతి చేతుల మీదుగా అందజేశారు.

# నేత్రపర్వంగా ఏకాదశి మహాయజ్ఞం

*కట్టంగూర్,జనవరి 21, ప్రభాతవార్త*

లోక సుభిక్షం కోసం జిల్లాలోనే ఏకైక శ్రీ లక్ష్మీనారాయణస్వామి వారి ఆలయంగా వాసికెక్కిన కట్టంగూర్ మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి వారి ఆలయంలో తలపెట్టిన వార్షిక శ్రీలక్ష్మీనారాయణ స్వామివారి ఏకాదశి మహాయజ్ఞ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పక్ష (15వ) మహాయజ్ఞ కార్యక్రమం నేత్ర పర్వంగా జరిగింది. ఉత్తరాయణ పుణ్యకాలం ప్రవేశించిన అనంతరం వచ్చే తొలిఏకాదశి (పుత్రదా ఏకాదశి)ని పర్వదినంగా భావించి మరింత భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈసందర్భంగా శ్రీలక్ష్మీనారాయణ స్వామివారితోపాటు శ్రీ కనకదుర్గాదేవి, శ్రీచక్రం, శివలింగాలకు పంచామృత అభిషేకాలు చేశారు. ఆలయ పూజారి శ్రీరామడుగు శ్రీనివాసశర్మ,కౌలక్‌రోహిత్‌శర్మల ఆధ్వర్యంలో యాగక్రతువును శాస్త్రోక్తంగా జరిపించారు. శ్రీలక్ష్మీనారాయణ స్వామి వారి జపాన్ని జపిస్తూ ఏకాదశి యజ్ఞాన్ని నిర్విఘ్నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి శ్రీనివాస శర్మ మాట్లాడుతూ ఏకాదశి యజ్ఞ కార్యక్రమం ఎంతో విశిష్టమైనదని, ముక్తిని ప్రసాదించడంతోపాటు కోరిన కోర్కెలను నెరవేర్చి శుభ ఫలితాలను అందిస్తుందన్నారు. ప్రతి ఏకాదశి రోజున యజ్ఞం నిర్వహించే భాగ్యం మన ఆలయంలో కలగడం పూర్వ జన్మ



సుకృతంగా భావించాలన్నారు. ఈపూజా కార్యక్రమాల్లో కడవేరు మల్లికార్జున్ కృష్ణవేణి, రెడ్డిపల్లి సైదులు సైదమ్మ, ఇల్లందుల కృష్ణమూర్తి మనెమ్మ,కొత్త రామ్మూర్తిశోభ, రాపోలు వెంకటేశ్వర్లులక్ష్మి దంపతులతో పాటు గుడిపాటి పద్మ, భువనగిరి పద్మ, కొంపెల్లి మంగమ్మ,మాజీ సర్పంచ్ జెల్లా అంజమ్మ,జెల్లా ఇందిరమ్మ, లక్ష్మమ్మ, కాపుగంటి రాజ్యం, ఇల్లందుల స్వరాజ్యం, పబ్బతి రాజ్యలక్ష్మి, పోగుల పెంటమ్మ,ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపిడిఓ సునీత

*కట్టంగూర్, జనవరి 21,ప్రభాతవార్త*



వార్త తెలుగుజాతీయ దినపత్రిక 2024 నూతన సంవత్సరపు క్యాలెండర్‌ను శనివారం కట్టంగూర్ ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ పోరెండ్ల సునీత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సునీత మాట్లాడుతూ వార్త దినపత్రిక వాస్తవికత వాస్తవాలను దినపత్రిలో అందిస్తూ ప్రజల మన్ననలను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ చింతమల్ల చలపతి, ఎపిఓ కడియం రాంమోహన్,సీనియర్ అసిస్టెంట్ మంజుల, టైపిస్టు వాణి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*కట్టంగూర్,జనవరి 21, ప్రభాతవార్త*

ఉచిత వైద్యశిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం కట్టంగూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో రివర్ నిమ్స్ హాస్పిటల్ నల్లగొండ, సుందరయ్య విజ్ఞాన కేంద్రం సౌజన్యంతో మండలంలోని అయిటిపాముల గ్రామ పంచాయతీ పరిధిలోని గంగదేవునిగూడెం వద్ద ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే వీరేశం ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ ప్రజలు వైద్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పేద ప్రజలు ఉచిత వైద్యాలను,ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులంతా ఏకమై ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీని ఏర్పాటు చేసుకోవడం మంచి పరిణామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయో గించుకోవాలన్నారు. దళారు వ్యవస్థ లేకుండా నేరుగా రైతులే తాము పండించిన పంటలు అమ్ముకోవచ్చునన్నారు. ఇందుకు తనవంతు పూర్తి సహకారంతో పాటు ప్రభుత్వ సహకారం కూడా తీసుకువస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 7మంది స్పెషలిస్ట్ డాక్టర్స్‌తో కూడిన వైద బృందం వచ్చారు. ఈశిబిరానికి దాదాపు 800మంది రైతులు రాగా వారందరికి ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ, పరీక్షలు నిర్వహించి, విలువైన మందులను అందించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా నాబార్డు డిడియం



ఎం. వినయ్‌కుమార్, నల్గొండ మాజీ శాసనసభ్యులు నంద్యాల నరసింహారెడ్డి,కట్టంగూర్ ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య,ఉద్యానవన శాఖ నకిరేకల్ క్లస్టర్ అధికారి రావుల విద్యాసాగర్, ఐఆర్డిఏస్ రమేష్ రెడ్డి,ఎఫ్‌పీఓ చైర్మన్ చౌగోని సైదమ్మ, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి,పిసిసి డెలిగేట్, మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, ఏపీఓ డైరెక్టర్లు పాల్వాయి లింగారెడ్డి, అనంతరెడ్డి, ధర్మారెడ్డి, కొమ్మురాజు, డాక్టర్‌లు, వైద్య సిబ్బంది, రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు శ్రీరామ తారక మహాయజ్ఞం

*కట్టంగూర్,జనవరి 21, ప్రభాతవార్త*

అయోధ్య భవ్య మందిరంలో బాల రాముడి ప్రతిష్టాపన శుభవేళ దేశమంతా పండుగ జరుపుకుంటోంది. 500 ఏళ్ల హిందువుల కళ సాకారమై భవ్య రామ మందిరంలో రామయ్య కొలువు తీరుతున్న అద్భుత ఘట్టాన్ని వీక్షించే భాగ్యం ఈతరానికి కలిగింది. అయోధ్య రామయ్య ప్రతిష్టాపన వేళ అన్ని ఆలయాల్లో ఉత్సవాలు జరిపించాలన్న పిలుపుమేరకు కట్టంగూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయంలో సోమవారం పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస శర్మ తెలిపారు. ఈపర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం 8 గంటలకు ఆలయంలో శ్రీరామ రక్ష మహా యజ్ఞ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం సీతారాములకు ప్రత్యేక అభిషేక పూజలు జరిపించి అయోధ్య ప్రతిష్టాపన ముహూర్తం అనంతరం గ్రామంలో సీతారాముల శోభాయాత్రను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అయోధ్య రాముని కృపకు పాత్రులు కావాలని కోరారు.

## నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

*కట్టంగూర్,జనవరి 21, ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు కల్యాణ లక్ష్మి, షాదీముభారక్ చెక్కుల పంపిణీ కార్యాక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు మండల తహశీల్దార్ డొంకెన స్వప్న తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను మండల తహశీల్దార్ వెల్లడిస్తూ లబ్ధిదారులు సకాలంలో మండల తహశీల్దార్ కార్యాలయానికి హాజరై చెక్కులను పొందాలని సూచించారు.

## కట్టంగూర్‌లో ఇంటింటికి అక్షింతల వితరణ

*కట్టంగూర్,జనవరి 21, ప్రభాతవార్త*



మండలకేంద్రమైన కట్టంగూర్‌లో ఆదివారం ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షింతల వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా బిజెపి మండల నాయకులు సిద్ధగోని మల్లిఖార్జున్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తిభావంతో ఈ కార్యక్రమాలను చేపట్టాలని, సోమవారం ప్రతి ఒక్కరు దైవభక్తితో శ్రీరామున్ని కొలవాలని, ప్రత్యేక పూజలతో శ్రీరామజపాన్ని ఆలపించాలన్నారు. సాయంత్రం ప్రతి ఇంటి గుమ్మం ముందు ఐదు దీపాలను వెలిగించాలన్నారు. గ్రామంలో భక్తిభావం పెంపొందించేందుకే ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మల్లిఖార్జున్‌గౌడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో యర్కల మల్లేష్‌గౌడ్, పర్నె సంతోష్‌రెడ్డి, బత్తిని నాగరాజుగౌడ్, పెద్ది సతీష్, అంతటి సతీష్, అంతటి రామకృష్ణ, కటికం గణేష్, సుంకరబోయిన వేణుకుమార్, సుంకరబోయిన మహేష్ తదితరులు పాల్గొని ఇంటింటికి అక్షింతలను అందజేశారు.

## టీఎస్‌యూటీఎఫ్ అనుముల మండల నూతన కమిటీ ఎన్నిక

*హాలియా, ప్రభాతవార్త. జనవరి 21:*



టీఎస్‌యూటీఎఫ్ అనుముల మండల నూతన కమిటీని అదివారం హాలియాలోని పెన్షనర్ భవన్‌లో నిర్వహించిన మండల మహాసభలో ఎన్నుకున్నారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులుగా మన్నెం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా చింతపల్లి రవీందర్, ఉపాధ్యాక్షులుగా చెన్ను వెంకట్‌రెడ్డి, మచ్చ సునీత, కోశాధికారిగా సలిగంటి ప్రతాప్, ఎఫ్‌డబ్ల్యుఎఫ్ కన్వీనర్‌గా మద్దెల ప్రసాద్, సోషల్ మీడియా కన్వీనర్‌గా ఎన్. సురేష్‌కుమార్, కార్యదర్శులుగా రజియాబేగం, కందుల శ్రీదేవి, లూసి మేరి, ఝాన్సీ, గంగాధరాచారి, శ్రీనివాస్, భాస్కర్, కృష్ణ, రాజా, అడిట్ కమ్యునిటీ కన్వీనర్‌గా యాదయ్య, వీవోటీటీ కన్వీనర్‌గా నరేష్‌కుమార్, మహిళా కన్వీనర్‌గా దుస్సా మహేశ్వరీ, గౌరవ సలహాదారులుగా శ్రీనయ్య, దాస వెంకన్న, కొడుమూరు వెంకట్‌రాంరెడ్డి, బాణాల వెంకటేశ్వర్‌రావు, షరీప్, ప్రశాంతకుమార్, లింగయ్య, దయాకార్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి వడ్త్యా రాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, పెరుమాళ్ల వెంకటేశం, రాచమళ్ల రమాదేవి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు ఎమ్మెల్యే వీరేశం పరామర్శ

*కట్టంగూర్,జనవరి 21,ప్రభాతవార్త*



కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన నల్ల జయలక్ష్మీ, గుడిపాటి ధనలక్ష్మిలు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, పిసిసి డెలిగేట్ సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, ఆయా కుటుంబాల సభ్యులు నల్ల జనార్ధన్, అరుణమేడమ్, గుడిపాటి రామలింగయ్య,జగదీశ్వర్,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల కమిటీల ఎన్నిక

*మునగాల, జనవరి 21 (ప్రభాతవార్త)*

మండల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పిల కమిటీలను ఆదివారం గ్రంథాలయ ఆవరణలో ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా ఇంచార్జి తురగంటి అంజయ్య మాదిగ, ఏపూరి రాజు మాదిగల ఆధ్వర్యంలో మండల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమార్పీఎస్ మండల అధ్యక్షుడిగా గుడిపాటి కనకయ్య మాదిగ, మండల అధికార ప్రతినిధిగా జిల్లేపల్లి లింగరాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంటగా లంజపల్లి నాగరాజు, ఉపాధ్యక్షులుగా గద్దల అశోక్, బచ్చలకూరి వెంకటేశ్వర్లు, కత్తి శ్రీను, ప్రధాన కార్యదర్శులుగా సురేపల్లి గోపి, పందిరి వెంకటేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి కోటేష్, మౌలానా, మాతంగి నారాయణ,



మొలుగూరి వెంకటేశ్వర్లు, రాపంగు లింగయ్య, లంజపల్లి వీరబాబు, మెరుగు వెంకటేశ్వర్లు, గంట అశోక్, నెమ్మాది రామారావు, లంజపల్లి వెంకటేశ్వర్లు, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఇంటింటికి అక్షింతల పంపిణీ

*నడిగూడెం, జనవరి 21 (ప్రభాతవార్త)*



నేడు అయోధ్యలో నూతనంగా నిర్మించిన శ్రీరామ మందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని బృందావనపురం గ్రామంలో ఆదివారం ఇంటింటికి అక్షింతలను రామ భక్తులు పంపిణీ చేశారు. నేడు శ్రీ కోదండరామస్వామి, ఆంజనేయస్వామి తదితర దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో అక్షింతలు తీసుకొని వారికి పంపిణీ చేశారు. ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించి అక్షింతల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రామభక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

*మునగాల, జనవరి 21 (ప్రభాతవార్త)*



రోడ్డు ప్రమాదంలో ఇరువురు గాయపడిన సంఘటన మండల పరిధిలోని తాడ్వాయి స్టేజి వద్ద ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని తాడ్వాయి గ్రామానికి చెందిన మచ్చ శంకర్, మచ్చ పాండులు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం ఎదురుగా వచ్చిన మరొక ద్విచక్రవాహనం పరస్పరం ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో గాయపడిన శంకర్, పాండులను సూర్యాపేట ఏరియా వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు.

## తేజ విద్యార్థుల వినూత్న ప్రదర్శన

*కోదాడ రూరల్, జనవరి 21 (ప్రభాతవార్త)*




శ్రీరాముడి జన్మస్థలమైన అయోధ్యలో రామ మందిరం నిర్మించి శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ట మహోత్సవం జరగనున్న క్రమంలో ఆదివారం స్థానిక తేజ టాలెంట్ స్కూల్ విద్యార్థులు వినూత్న రీతిలో జై శ్రీరామ్ ఆకారంలో కూర్చుని దేశ ప్రజలందరికీ శ్రీరామ మందిర ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఇటి రాంబాబు, వైస్ ప్రిన్సిపాల్ సోమానాయక్, పిఇటి గణేష్, ఉపాధ్యాయులు రాంమూర్తి, నవ్య, గోపి, రఘు, ఎస్ఎల్ఎన్ ఝాన్సీ, పాఠశాల సెక్రటరీ సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 5వ తరగతిలో ప్రవేశానికి ధరఖాస్తులు చేసుకోవాలి

*నడిగూడెం, జనవరి 21 (ప్రభాతవార్త)*

ఎస్సీ, ఎస్టీ, బిసి, సాధారణ గురుకులాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతిలో ప్రవేశానికి ధరఖాస్తుల గడువు ఈ నెల 23 వరకు పొడిగించినందున ధరఖాస్తులు చేసుకోవాలని నడిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి తెలిపారు. ఈ నెల 20 తుది గడువు కావడంతో మరో మూడు రోజులు గడువు పొడిగించారన్నారు. ఈ అవకాశాన్ని ధరఖాస్తులు చేసుకొని వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ విద్యా సంవత్సరం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు రూ. 100 ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు జరుగుతుందన్నారు.

## ఓటర్ నమోదు శిబిరం

*మునగాల, జనవరి 21 (ప్రభాతవార్త)*



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఓటర్ నమోదు ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనవరి 1, 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారి నుండి ఫారం - 6 ద్వారా ఓటర్ నమోదు ధరఖాస్తులను స్వీకరించారు. అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేయించుకోవాలని 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ బూత్ ఏజెంట్ శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌వోలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*కోదాడ రూరల్, జనవరి 21 (ప్రభాతవార్త)*



స్థానిక కెఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో 1985-88 బ్యాచ్ బిఎస్సీ (ఎంపిసి, బిజెడిసి) గ్రూప్‌ల విద్యార్థులు ఆదివారం కళాశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. మూడున్నర దశాబ్దాల అనంతరం వివిధ రంగాల్లో స్థిరపడిన స్నేహితులు గత స్మృతులను గుర్తు చేసుకుని ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీరామకవచం వెంకటేశ్వర్లు, భరతారావు, జోసెఫ్ కుట్టి, సత్యనారాయణ, శర్మ, విజయకుమార్, పద్మావతి, వెంకటేశ్వరరావు, సాంబశివరావు, పాండురంగారావు, నారాయణరెడ్డి, పూర్వ విద్యార్థులు ఎస్ఎస్‌రావు, రాజారాం, మారుతి, యాకూబ్‌అలీ, జానకి, కరుణ, రాజశ్రీ, శైలజ, రజని, నీరజ, కిరణ్మయి, కమలకుమారి, మేరీ, ఇందిర, భారతి, అరుణ, జి.వి శ్రీనివాసరెడ్డి, మోహనరావు, గోపిరెడ్డి, నారపరెడ్డి, వేద్రాద్రి, వెంకటేశ్వరరావు, రాజు, కృష్ణయ్య, రామకృష్ణ, పాండరయ్య, శ్రీనివాస్, శ్రీనాథ్, ప్రభాకర్, బాబూరావు, కుటుంబరావు, వెంకటనర్సయ్య, పలువురు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు ఆలయాల్లో ప్రత్యేక పూజల నిర్వహణకు ఏర్పాట్లు

*నడిగూడెం, జనవరి 21 (ప్రభాతవార్త)*

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అయోధ్యలో నూతనంగా నిర్మించిన శ్రీరామ మందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నేడు మండలంలోని వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. శ్రీ కోదండరామస్వామి, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ షిర్డిసాయిబాబా తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టనున్నారు. హిందువుల ఆరాధ్య దైవం ఆదర్శ రాముని అండదండలు, అనుగ్రహం పొందేందుకు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కానున్నారు. ఈ మేరకు అయోధ్య నుండి వచ్చిన అక్షింతలన్నీ ఇంటింటికి పంపిణీ చేశారు. సదరు అక్షింతలను ఇళ్లల్లోని దేవుడి గుళ్లలో ఏర్పాటు చేసి నిత్యం పూజలు చేస్తున్నారు. అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ సందర్భంగా సదరు అక్షింతలను శిరస్సుపై వేసుకుని శ్రీరాముడి అనుగ్రహం పొందనున్నారు. ఆలయాల్లో కూడా హరే రామనామ సంకీర్తనను 108 సార్లు ఆలపించనున్నారు. ఇళ్లల్లో ప్రాణ ప్రతిష్ట అనంతరం రాత్రి వేళ ఐదు దీపాలను వెలిగించేందుకు సిద్ధమవుతున్నారు. కొన్నేళ్ల తరువాత అయోధ్యలో రామమందిరాన్ని నిర్మించి ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఆలయాలను ఆకర్షణీయంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టేందుకు ఆలయాల కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## హరే రామనామ సంకీర్తనతో మారుమోగిన వాయిలసింగారం

*అనంతగిరి, జనవరి 21 (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని వాయిలసింగారం రామాలయంలో హరే రామ నామ సంకీర్తనతో మారుమోగి గ్రామం మొత్తం రామమయంగా మారింది. సోమవారం అయోధ్యలో రాముని విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా గ్రామంలో 24 గంటల హరే రామ సంకీర్తన రామాలయంలో పూజారి సూర్యనారాయణశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాములూరి పార్వతి, గద్దె సరళ, పగిడి రాణి, దాములూరి సత్యనారాయణ, పగిడి నాగయ్య, గద్దె శ్రీనివాసరావు, మందురు నారాయణ, పగిడి రామారావు, లక్ష్మణ్‌రావు, బుర్ర పెద్ద వెంకటేశ్వర్లు, పగిడి వెంకటేశ్వర్లు, ఉదయ, సూర్య, వంశీ, సంధ్య, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తా:

*మర్రిగూడ, జనవరి 21 (ప్రభాతవార్త)*

మునుగోడు నియోజకవర్గంలోని భారీ నీటి పారుదల ప్రాజెక్టులైన మర్రిగూడ మండలంలోని శివన్నగూడెం(చర్లగూడెం), నాంపల్లి మండలంలోని కిష్టరాంపల్లి(లక్ష్మణాపురం) ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేసి మునుగోడు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం హైద్రాబాద్‌లోని తన నివాస గృహంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. చర్లగూడెం, కిష్టరాంపల్లి ప్రాజెక్టు పనులు ఎలా సాగుతున్నాయి? ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు సరైన పరిహారం అందిందా, ఆర్అండ్ఆర్ ప్యాకేజీతో పాటు ఇంకా ఏమైనా పెండింగ్ ఉన్నదా అనే విషయాలపై సమీక్షా సమావేశంలో సమగ్రంగా చర్చించారు. సమస్యల పరిష్కారానికి, భూనిర్వాసితుల సమస్యలపై అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లాకు చెందిన నీటిపారుదల శాఖ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 24న స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ

*మర్రిగూడ, జనవరి 21 (ప్రభాతవార్త)*

ఈ నెల 24న మండల పరిధిలోని కొట్టాల గ్రామంలో సహస్ర వేదిక్ సేవా సమితి ఆధ్వర్యంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేతుల మీదుగా స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సహస్ర వేదిక్ సేవా సమితి కోఆర్డినేటర్ అరుణ్‌సాగర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, రాజకీయ, స్వచ్ఛంద, యువజన సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# మేళ్లచెరువుకు ప్యాసింజర్ రైలు సౌకర్యం కల్పిస్తా : మంత్రి ఉత్తమ్

మొదటి పేజీ తరువాయి

ప్రజాపాలన, అభయహస్తం, ఆరు గ్యారంటీపథకాలకు వచ్చిన అన్ని దరఖాస్తులను పరిశీలించి అర్హులందరికీ న్యాయం చేస్తామన్నారు. ప్రజలందరికీ మేలు చేయడం కోసం, ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించడం కోసం గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి చేయడంకోసం రాత్రింబగళ్లు ప్రత్యేక శ్రద్ధతో పని చేస్తామని అన్నారు. ప్రభుత్వ, ప్రజా సంక్షేమపథకాలు, ఆరు గ్యారంటీ పథకాలను సక్రమంగా ప్రజలకు అందజేసి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా ఉన్న సమయంలో వేలాదికోట్ల రూపాయల నిధులతో మేళ్లచెరువు మండలంలో అనేక విధాలుగా అభివృద్ధి చేశామని వివరించా రు. బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాని న్ని, అన్ని ప్రభుత్వ శాఖలను అప్పులపాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఉత్తమ్ గ్రామంలోకి రాగానే గ్రామప్రజలంతా అఖండ స్వాగతం పలికారు. తొలుత జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్, తహసిల్దార్ జ్యోతి, ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, జడ్‌పిటిసి చాగంరెడ్డి



పద్మ గోవిందరెడ్డి, సర్పంచ్ సోమనబోయిన సునిత బాలరాజు, కార్యదర్శి పందిళ్లపల్లి గురవారెడ్డి, ఉపసర్పంచ్ షేక్ మస్తాన్, ప్రజాప్రతినిధులు బోగాల మోహన్‌రెడ్డి, మర్ల వీరయ్య, బత్తుల శ్రీను, సులోచన, హైమావతి, పుష్పవతి, జమాల్‌బి, లక్ష్మిబాయమ్మ, కోటిరెడ్డి, మన్సూర్‌అలీ, వీరమ్మ, ఆదాం, వెంకయ్య, రామకృష్ణారెడ్డి, రామారావు, సుభానీ, సాదం వెంకన్నతో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పలు గ్రామాల ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో గ్రామప్రజలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన బిఆర్ఎస్ పార్టీ





- నిరంకుశ నియంతృత్వ పాలన పోయింది- ప్రజాపాలన వచ్చింది
- గత ప్రభుత్వం సహకరించకున్నా 25 గ్రామపంచాయితీ భవనాలు నిర్మించాం
- నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**మఠంపల్లి జనవరి 21 ప్రభాతవార్త :** దశాబ్దకాలంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసి సర్పంచ్‌లకు నిధులులేకుండా చేసిన పనులకు బిల్లులు రాక అనేక ఇబ్బందులకు గురి చేసిందని నిరంకుశ నియంతృత్వ పాలన పోయి, ప్రజాపాలన వచ్చిందని భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కాల్వపల్లి, పాతదొనబండతండాలలో గ్రామపం చాయితీ, అంగన్‌వాడీ భవనాలు, లాలితండాలో గ్రామపంచాయితీ భవనం ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లో జరిగిన సభలలో మాట్లాడు తూ సిఎస్ఆర్ నిధులతో కాల్వపల్లి, పాతదొనబండతండాలలో రూ.25 లక్షలతో గ్రామపంచాయితీ, రూ.13 లక్షలతో అంగన్‌వాడీ భవనం నిర్మించ డం జరిగిందని, లాలితండాలో రూ.20లక్షల ఎన్ఆర్ఎస్ నిధులతో గ్రామపంచాయితీ భవనం నిర్మించడం జరిగిందన్నారు. ఆయా గ్రామపం చాయితీలకు కావలసిన మౌలిక వసతులకు ఒక్కొక్క గ్రామపంచాయితీకి రూ.1లక్ష 50వేలు, రూ.3లక్షల 50వేలతో గ్రామపంచాయితీకి వెళ్లేందుకు సిసి రోడ్డు నిర్మాణం, లాలితండ గ్రామపంచాయితీకి రూ.5 లక్షలతో ప్రహరీ నిర్మించేందుకు నిధులు కేటాయిస్తానని హామీఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10 ఏళ్ల కాలంలో స్థానికసంస్థలు, మున్సిపాల్టీలు, జిల్లా పరిషత్‌లను గత పాలకులు నిర్వీర్యం చేశారన్నారు. ఇటీవల కెటిఆర్ మాట్లాడుతూ సర్పంచ్‌ల కష్టాలు తీర్చా లని అంటున్నారని వారి పాలనలో సర్పంచ్‌లను ట్రాక్టర్లు కొనుగోలు చేయించి ఎమ్మెల్యేలు కంపెనీల దగ్గర కమీషన్లు తీసుకున్నారన్నారు. గత పాలనను పీడకలగా మర్చిపోవాలని తమ పాలనలో భూకబ్జాలు, అక్రమ కేసులు ఉండవన్నారు. ప్రజలు సంతోషంగా జీవించేందుకు సుపరిపాలన అందిస్తామని అన్నారు. 15రోజుల్లో అమరవరం లిఫ్ట్ మరమ్మతు చేయించి రైతులకు సాగు నీరందించే విధంగా తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కా ర్యక్రమాలలో గ్రామసర్పంచ్ మాలోతుసుజాత సక్రునాయక్, బాణోతు విజయబాలానాయక్, బాణోతు బోడి రమేష్, ఎంపిపి ముడావత్ పార్వతి, జడ్‌పిటిసి జగన్‌నాయక్, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు భూక్య మంజీనాయక్, సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, ఆదూరి కిశోర్‌రెడ్డి, సయ్యద్ బిబికుతుబ్, పిఎసిఎస్ చైర్మన్ రాంచం ద్రయ్య, బాబు, తన్నీరు మల్లికార్జున్, బీముడు, పిచ్చిరెడ్డి, యల్లారెడ్డి, మహేష్‌గౌడ్, హనుమంతుగౌడ్, కరుణాకర్‌రెడ్డి, కోలపూడి జోజి, జానీపాషా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నరు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి జనవరి 21 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్య లక్ష్మి చెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్ కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామా చార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీనర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేతనాలు ఇప్పించాలని మంత్రికి మెప్మా ఆర్పీల వినతి



హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 21 ప్రభాతవార్త

పెండింగ్‌లోఉన్న ఆరునెలల వేతనాలు మంజూరు చేసి ఆదుకోవాలని మెప్మా ఆర్పీలు నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి పూల బోకె అందించి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో 38 మంది ఆర్ పిలకు ఆరు నెలలుగా వేతనాలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వేతనాలు ఇప్పించి కుటుంబాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బండారు శ్రీదేవి, విజయలక్ష్మి, హేమలత, జ్యోతి, ఝాన్సీ, ఆదిలక్ష్మి, విజయ తదితరులున్నారు.

## తల్లికి అంతిమ సంస్కారాలు చేసిన కుమార్తె

అన్నీ తానై... మాతృరుణం తీర్చుకున్న కుమార్తె

అంత్యక్రియలు నిర్వహించిన కూతురు



**చిట్యాల రూరల్, జనవరి 21, ప్రభాతవార్త:** మగ సంతానం లేకపోవడంతో కన్న తల్లికి కుమార్తె అంత్యక్రియలు నిర్వహించిన ఘటన చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన చొల్లేటి దేవేంద్ర కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్న దేవేంద్ర (54) ఆదివారం మృతి చెందింది. మృతురాలి భర్త యాదయ్య సుమారు 30ఏళ్ళ క్రితమే మృతి చెందగా తన ముగ్గురు కుమార్తెలు శైలజ, అశ్విని, సోని ఉన్నారు. ఆమెకు కుమారులు లేకపోవడంతో రెండో కుమార్తె అశ్విని కొడుకు పాత్ర పోషించి, పుట్టెడు దు:ఖంతో అన్నీ తానై ముందు నడిచి అంత్యక్రియలు నిర్వహించి, మాతృరుణం తీర్చుకుంది. ఆమెను చూసిన గ్రామస్తులు బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు.

## ఓటర్ నమోదు, సవరణ విజయవంతంగా పూర్తి చేయాలి - కలెక్టర్ ఎస్.వెంకటరావు



**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 21 ప్రభాతవార్త :** సూర్యాపేట జిల్లాలో నూతన ఓటర్ల నమోదు, సవరణ కార్యక్రమం అధికారులు విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లో మంత్రి కార్యాలయంలో నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి పూలమొక్కను బహుకరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో నూతన ఓటర్ల నమోదుతోపాటు ఓటర్ సవరణ కార్యక్రమం మరగ్గా సాగుతుందన్నారు. జిల్లాలో రెండురోజులపాటు జరిగే సమ్మరీ రివిజన్ 2024 కార్య క్రమంలో ఓటర్ల సవరణకు స్వచ్ఛందసంస్థలు, పార్టీలు సహకరించాలని కోరారు. జిల్లాలోని 1201 పోలింగ్ కేంద్రాలలో పరిధిలో తహసిల్దార్, రెవిన్యూ, బిఎల్‌వోలు ఈ సవరణ కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఓటర్ల జాబితాపై ఏమైనా అభ్యంతరాలుంటే తెలియజేయాలన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని 308 పోలింగ్ కేంద్రాలలో ఫాం-6 ద్వారా 98, ఫాం-7 ద్వారా 218, ఫాం-8 ద్వారా 93 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఓటర్ నమోదు కోసం డిగ్రీ పూర్తి చేసి మూడు సంవత్సరాలు నిండిన వారు ఫాం -18 ద్వారా ఆన్‌లైన్‌లోగానీ నేరుగా కానీ దరఖాస్తు చేసుకో వాలని కోరారు. గతంలో ఓటర్‌గా ఉన్నవారు సైతం మళ్లీ దరఖాస్తు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదుకోసం ఫిబ్రవరి 6 చివరి తేది అని తెలిపారు.


# తల్లిదండ్రులు, గురువులు నైతికత, దైవభక్తి నేర్పించాలి

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 21 ప్రభాతవార్త

సమాజంలో నైతిక విలువలు, ఆదర్శసమాజం ఏర్పడాలంటే గురువులు, తల్లిదండ్రులు నైతికత, దైవభక్తి విద్యార్థులకు నేర్పించాలని పలువురు గుంటూరు శారదపీఠం అధ్యక్షులు ప్రవాజిక భవాని ప్రాణామాతాజీ, విజయవాడ రామకృష్ణమిషన్ అధ్యక్షులు స్వామి వినీశ్వలానందాజీలు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని టౌన్‌హాల్ నందు రామకృష్ణ వివేకానంద భావ ప్రచారపరిషత్ తెలంగాణవారి ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల భక్త సమ్మేళనం ముగింపు కార్యక్రమం ఆదివారం ముగి సింది. ఈ భక్త సమ్మేళనంలో వారు మాట్లాడుతూ సమాజంలో యాంత్రికత పెరిగిన తర్వాత భక్తి, ప్రేమ, అనురాగాలు తక్కువై సమాజం చెడువైపుకు మరలుతు ందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమ్మేళనంలో పాల్గొన్న పలువురు స్వామిజీలు, మాతాజీలు, వక్తలు, ఆధ్యాత్మిక భావాలు, రామకృష్ణ పరమహంస, వివేకానంద బోధనలను చక్కగా భక్తులకు శ్రోతలకు వివరించారు. అలాగే మహాపతివ్రతలైన తార, మండోదరి లాంటి వారు ఆధునిక నారీమణులకు ఆదర్శమని నేటి యాంత్రిక యుగంలో గురువుల పాత్ర గురించి వందేమాతరం ఫౌండేషన్ శ్రీరవీందర్‌రావు వివరించారు. ఆచార్యులలో అందరికన్నా మహాచార్య శ్రీరామకృష్ణ అనే అంశం గు రించి రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామిగోదమాయానందజీ ప్రసంగించారు. అనంతరం విరామసమయంలో త్యాగరాజ కృతులు, తన్వీ డ్యాన్స్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు భక్తులను, ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవాసమితి అధ్యక్ష, కార్యదర్శులు గజ్జి ప్రభాకర్, దేవు లపల్లి సుబ్రహ్మణ్యశర్మ, 4వ వార్డు కౌన్సిలర్ ఒరుగంటి నాగేశ్వరరావు, కామిశెట్టి నందయ్య, నంద్యాల ఉపేందర్‌రెడ్డి, సుందర రాఘవరావు, దేవరం శ్రీధర్‌రెడ్డి, రామలింగయ్య, పొలిశెట్టి లక్ష్మినర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.






# వికాస భారత్ సంకల్పయాత్ర

తిరుమలగిరి సాగర్, జనవరి 21, ప్రభాతవార్త:



తిరుమలగిరి మండలంలోని వికాస భారత్ సంకల్పయాత్రలో భాగంగా శీతలతండా గ్రామంలో యూబీఐ బ్యాంక్ ఆధ్వర్యంలో తెలంగాణలో నరేంద్రమోదీ ప్రవేశ పెట్టిన పథకాలను, సుకన్య సమృద్ధి యోజన, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, మహిళలకు, బాలలకు సరైన పౌష్టికాహారం, దేశానికి వెలుగు పథకాలపై ఎల్‌ఈడీ స్క్రీన్‌పై ప్రజలకు వివరించారు. అదివారం ఈ సంకల్పయాత్రలో భాగంగా 2024 క్యాలెండర్‌ను అవిష్కరించారు. అనంతరం నేతాపురంలో హెల్త్ వెల్నెస్ సెంటర్ అధ్వర్యంలో మెగా హెల్త్ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముకుందాపురం యుబీఐ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ రామ్‌రెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీఆర్ మౌనిక, ఏఎన్ఎం కె. సరిత, అక్బర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆలేరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉట్కూరి సురేష్

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు మండల కేంద్రం మందనపల్లి గ్రామానికి చెందిన ఉట్కూరి సురేష్ గౌడ్‌కు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్, యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జీ ఎలిమినేటి సురేష్ ఉత్తర్వుల మేరకు ఆలేరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమిస్తూ ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి కాంగ్రెస్ పార్టీని పటిష్టంగా బలోపేతం చేస్తూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ అన్ని విభాగాల్లో ముందు ఉండే విధంగా పని చేస్తా అన్నారు. అలాగే నియామకానికి సహకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాజగోపాల్ రెడ్డి, ఆలేరు మండల ఎంపీపీ గందమల్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ ఆలేరు మండల అధ్యక్షులు కాంద్రోజు వెంకటేశ్వర రాజు, మండల జిల్లా సీనియర్ నాయకులకు యూత్ కాంగ్రెస్ నాయకులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి కర్రె అజయ్, యూత్ కాంగ్రెస్ భువనగిరి జిల్లా జనరల్ సెక్రెటరీ కాంద్రాజు శివశంకర్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు పర్రె రమేష్, గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు కంతి మధు, కొలనుపాక వార్డు మెంబర్ అమృతం బాలరాజు, కొలనుపాక యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మహేష్, చిరబోయిన మధు, నల్ల మధు, బాలరాజు, ఎల్లం ప్రవీణ్, చిలుక సురేష్ రెడ్డి, మల్లేష్, చింటూ, కుర్ర నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలలో మొదటి బహుమతి సాధించిన నేతాజీ యువజన మండలి

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

ఆత్మకూరు మండల పరిధిలోని కాల్వపల్లి గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో భాగంగా ఆదివారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో ఆత్మకూరు చెందిన నేతాజీ యువజన మండలి విజయం సాధించడం జరిగింది. మ్యాచ్ అనంతరం బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్ష కార్యదర్శులు ప్రతికంఠం శంతన్ రాజ్, ఎలిమినేటి మురళీకృష్ణ, మాజీ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్, దొంతరబోయిన భాస్కర్, సీనియర్ సభ్యులు దొంతరబోయిన మురళీకృష్ణ, యాస కిరణ్, టీం సభ్యులు బత్తిని ప్రదీప్, ఆరే వెంకన్న, తవిటి రాజు, తవిటి మచ్చగిరి, గుడపూరి మహేష్, యాస మహేందర్ రెడ్డి, గద్దం సతీష్, సూర్య, గద్దం ఉదయ్, బొడిగె ఉదయ్, తవిటి నాగార్జున, కందాడి మధు, ఎలిమినేటి అభినయ్, యువజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ సహకారంతో మండల సమగ్ర అభివృద్ధి

## - జడ్పిటిసి రాపోలు నర్సయ్య

నేరేడుచర్లటౌన్ జనవరి 21 ప్రభాతవార్త

రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి, హుజూర్‌నగర్ శాసనసభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో నేరేడుచర్ల మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని జడ్పిటిసి రాపోలు నర్సయ్య అన్నారు. మండలంలోని దిర్శించర్ల గ్రామానికి జిల్లా పరిషత్ నిధుల నుండి విడుదలైన రూ.14 లక్షలతో సిసి రోడ్డు పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి సహకారంతో నేరేడుచర్ల మండలాన్ని జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిది ద్దటం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ మాగంటి మాధవి సైదులు, ప్రముఖులు మాతంగి లచ్చయ్య, సైదులు, వెంకన్న, మహేష్, నాగయ్య, కళ్యాణ్, నాని, పవన్, లక్ష్మినారాయణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ఎదగాలి: ప్రభుత్వ విప్

ఆలేరు ప్రభాతవార్త:



ఆర్యవైశ్యులు వ్యాపార రంగంలో కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో స్థానిక ఆర్యవైశ్య భవనంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అభినందన సభకు హాజరయ్యారు. ముందుగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్యవైశ్య సంఘం కోసం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం పలువురు వినతి పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో ఆలేరు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పసుపు నూరి వీరేశం, పట్టణ అధ్యక్షుడు అయిత వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల సత్యం, సొల్లేటి ప్రకాష్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వంగపల్లి అంజయ్య స్వామి, సభాధ్యక్షుడు బజ్జూర్ రవి, గార్లపాటి శ్రీనివాస్, గంప కృష్ణ, ఎం.వెంకటేష్, ఎం.రాజేశ్వర్, ఎం.అశోక్, సముద్రాల బిక్షపతి, పవర్ సీన్, డిసిసి ప్రెసిడెంట్ అందం సంజీవ రెడ్డి, జనగాం ఉపేందర్ రెడ్డి, ఎంపీపీ శ్రీశైలం, ఎంపీపీ గంధమల్ల అశోక్, కమిటీ కార్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రీషియన్ ఉప్పటూరి వెంకటరమణమూర్తి సేవలు మరువలేనివి

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 21 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన సీనియర్ ఎలక్ట్రీషియన్ ఉప్పటూరి వెంకటరమణమూర్తి సేవలు మరువలేనివని మున్సిపల్ వైస్ ఛైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, ఆర్ఎంపి, పిఎంపి సంఘ హుజూర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.కె.మన్సూర్ అలీలు అన్నారు. ఆదివారం సీనియర్ ఎలక్ట్రీషియన్ ఉప్పటూరి వెంకటరమణమూర్తిసంతాపసభను ఆయన శిష్యబృందం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణమూర్తి చిత్రపటానికి నాయకులు, శిష్యులు పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులకు, పరిశ్రమలకు ఎంత పెద్ద ఎలక్ట్రికల్ సమస్యలు వచ్చినా వెంకటరమణమూర్తి వెంటనే పరిష్క రించేవారన్నారు. ఆయన మృతి ఎల క్ట్రికల్ కార్మికులకు తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రీషియన్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చీకూరి రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి జేష్టవేణి సత్యనారాయణ, ఎర్రమల్ల సైదారావు, వెంగళరావు వెంకటేశ్వరరావు,నరేష్, నగేష్, శివారెడ్డి, ములకలపల్లి శ్రీను, బాబు, వేణు, కృష్ణ, శ్రీను,నర్సింహారెడ్డి, నాగేశ్వరరావు, లక్ష్మినారాయణ, వీరబాబు, వెంకటేశ్వర్లు, రవి, రాంబాబు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సర్పంచ్ నగేష్‌కు దక్కిన అరుదైన గౌరవం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

ప్రముఖ పుడమి సాహితీ వేదిక 5వ వార్షికోత్సవం సందర్భంగా పలు రంగాలలో విశేష సేవలు అందించిన వారికి అవార్డులు అందించడం జరిగింది. అందులో భాగంగా ఆత్మకూరు గ్రామ అభివృద్ధిలో ప్రజా సేవకు అంకితమై తనదైన శైలిలో ప్రత్యేక స్థానాన్ని సంతరించుకుని జిల్లా స్థాయి గ్రామ స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డును పొంది పలువురి అభినందనలు పొందిన సర్పంచ్ జన్నాయికోడె నగేష్‌ని విశిష్ట అతిధులు ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ చైర్ పర్సన్ నందమూరి లక్ష్మీ పార్వతి, పుడమి సాహితీ వేదిక జాతీయ అధ్యక్షులు చిలుముల బాల్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ పుడమి సాహితీ వేదిక సేవా రంగంలో పుడమి రత్న పురస్కారంతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ నగేష్ మాట్లాడుతూ.. మా సేవలను గుర్తించి సత్కరించిన పుడమి సాహితీ వేదికకు సహకరించిన గ్రామ ప్రజలకు, అఖిల పక్ష నాయకులకు, పాలకమండలి సభ్యులకు, సమస్త ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వాకిటి రాం రెడ్డి,



మాజీ సర్పంచ్‌లు యాస లక్ష్మారెడ్డి, బీసు చందర్ గౌడ్, శ్రీ రామలింగేశ్వర నాట్య కళా మండలి సభ్యులు పైళ్ళ పద్మా రెడ్డి, దామోదర్ రెడ్డి, రాచమల్ల సత్తయ్య, మాద రవి, పోతగాని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలి

## -ఎస్ఐ డి.నాగరాజు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

ఆత్మకూరు(ఎం) మండలంలోని పుల్లాయిగూడెం గ్రామంలో బీజేపీ యువ మోర్చా అధ్యక్షుడు పొన్నగాని రవీందర్ గౌడ్ జ్ఞాపకార్థం బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి ఆర్థిక సహాయంతో పుల్లాయిగూడెం క్రికెట్ ఫ్రెండ్స్ యూత్ అసిసోయేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పోటీలలో 44 టీంలు పాల్గొనడం జరిగింది. ఫైనల్ పోటీలలో మొదటి బహుమతి లేవన్ స్టార్ యూత్ కైవసం చేసుకున్నారు. ఇట్టి బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎస్ఐ డి.నాగరాజు విచ్చేసి ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ స్థాయి క్రీడాకారులను గుర్తించి, ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెసరు గిరిజ గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ ఆవుల రమేష్, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి జీడీమల్ల సుభాస్ రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొట్టు అబ్బయ్య, బీజేపీ జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు బండి ఉప్పలయ్య, బీజేవైఎం జిల్లా అధికార



ప్రతినిధి మజ్జిగ నరేష్, బీజేపీ సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ గాడిపల్లి ఉదయ్ కుమార్, బీజేవైఎం మండల అధ్యక్ష కార్యదర్శులు పిక్క పరశురాములు, కందుల సంతోష్, బూత్ అధ్యక్షులు నర్రాముల రామలింగయ్య, ఆర్గనైజర్లు ఎస్.మహేష్, ఎన్.మహేష్, బి.మహేష్, బి.మహేష్, సూర్య, ఉదయ్, వేణు రెడ్డి, కళ్యాణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిసీసీ ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్ జన్మదిన వేడుకలు

తుర్కపల్లి ప్రభాతవార్త:



డీసీసీ ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు, భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డిలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ఎలగల రాజయ్య, ఎంపీపీలు చీర శ్రీశైలం, గందమల్ల అశోక్, భరత్ గౌడ్., తుర్కపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ మోహన్ బాబు నాయక్, మండల ఉపాధ్యక్షులు రాజారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తిలో నైపుణ్యం గల ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరాలి

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



పోచంపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా 18 చేతివృత్తుల వారికి వారి వారి వృత్తిలో నైపుణ్యం గల ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరాలని సంకల్పంతో పిఆర్ ఫౌండేషన్ చైర్మన్ పివి శ్యాంసుందర్ రావు సౌజన్యంతో ఈ ఉచిత నమోదు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, సీనియర్ నాయకులు గణేష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు రచ్చ శేఖర్, వలందాస్ మహేందర్, కార్యదర్శి గోనుకొండ ప్రభాకర్, పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గంగాపురం శ్రవణ్, పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు మూట పురం రవి, భారత బాలరాజు, చిటుకుల అమ్మదాసు, ఇట్టమొని బాలయ్య, వర్గాల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## వసంత మృతి బాధాకరం

చింతపల్లి ప్రభాతవార్త:

చింతపల్లి మండలం మోదుగుల మల్లేపల్లి గ్రామానికి చెందిన వైద్యుల వసంత(అంగన్వాడీ టీచర్) అకాల మరణం బాధాకరమని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఆదివారం ఎం.మల్లేపల్లి గ్రామంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సమాజంలోని ప్రతి ఒక్కరితో కలిసి మెలిసి ఉంటూ ఆకస్మిక మరణం తీవ్ర ఆవేదనకు గురి చేసిందని ఆయన తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ధైర్యంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని కుటుంబ సభ్యులకు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీపీ కొండూరు భవని పవన్ కుమార్, వైస్ ఎంపీపీ యాది గౌడ్, దొంతం సంజీవ రెడ్డి, ఎరుకల వెంకటయ్య, రవీందర్ గౌడ్, గండు శ్రీనివాస్, మహ్మద్ నజీర్ షఫీ, పర్వతాలు, మహమ్మద్ అజార్, వహీద్, ఇమ్రాన్, అన్వర్, పాలకుర్ల రాజు గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## బహుజన్ సమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా గడ్డం వీరాస్వామి

గుండాల ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా గుండాల మండల పెద్ద పడిశాల గ్రామానికి చెందిన గడ్డం వీరాస్వామి ఎన్నికైనందున బహుళ విద్యార్థి సంఘాల నాయకులు ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా సన్మానించినట్లు మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీకి, జిల్ల కమిటీకి కృతజ్ఞత తెలియజేశారు. నాపై ఉంచి నమ్మకాన్ని బాధ్యతగా స్వీకరించి ప్రజలలో రాజకీయ చైతన్యం కలిగించి బీఎస్పీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండలంలోని ధర్మారం గ్రాన సర్పంచ్ శీలం జ్యోతి రాములు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదివారం ఆయన స్వగృహం ధర్మారంలో సర్పంచ్ జ్యోతికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## చైతన్య యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



చైతన్య యువ సమైక్య నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసిన కార్యవర్గం ముఖ్యఅతిథులుగా మర్రి నర్సిరెడ్డి, ఏడవ వాడు కౌన్సిలర్ గుండు మధు, గౌతమ్ స్కూల్ కరెస్పాండెంట్ రావుల జంగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా చైతన్య యువజన సంఘం నూతన అధ్యక్షులుగా గుండు రాజు, ఉపాధ్యక్షులుగా దురాశల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా వనం వెంకటేశం, సహాయ కార్యదర్శిగా చిలువేరు రాములు, కోశాధికారిగా గుర్రం నర్సింహాలు నియమితులయ్యారు.

## విఘ్నేశ్వర ఫ్లైవుడ్ సెంటర్‌లో షార్ట్ సర్క్యూట్

*నల్లగొండ అర్బన్, జనవరి 21, ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలోని రామగిరిలో ఉన్న విఘ్నేశ్వర ఫ్లైవుడ్ సెంటర్‌లో ఆదివారం షార్ట్ సర్క్యూట్ చోటుచేసుకుంది. ఆదివారం సెలవు కావడంతో షాపును మధ్యాహ్నం వరకు తెరిచి మూసి వేశారు. సాయంత్రం సమయంలో షాపులో మంటలు చెలరేగడంతో గమనించిన స్థానికులు షాపు నిర్వాహ కులకు సమాచారం అందించడంతో అక్కడికి వచ్చి చూసే సరికి షాపులో న్న సామాగ్రి సగభాగం కాలిపోయింది. వెంటనే ఫైర్ స్టేషన్‌ను సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది ఫైరింజన్ ద్వారా మంటలను అదుపులోకి తెచ్చారు. షార్ట్ సర్క్యూట్‌తో షాపులోని సామాగ్రి కాలిపోవడంతో రూ.25లక్షల వరకు నష్టం జరిగినట్లు షాపు యజమాని పోలోజు రామకృష్ణ పేర్కొన్నారు. ప్రభుత్వం తనకు నష్టపరిహారం అందించి ఆదుకోగలరని బాధితుడు రామకృష్ణ విలపిస్తూ ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*చిట్యాల, జనవరి 21, ప్రభాతవార్త:*



చిట్యాల జెడ్పి ఉన్నత పాఠశాలలో 1993 94 ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వవిద్యార్థుల సమ్మేళనంను ఆదివారం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి సంఘటనలు ఒకరితో మరొకరు పంచు కున్నారు. ఈ సందర్భంగా చదువు చెప్పిన ఉపాధ్యాయులు యాదయ్య, గోవర్ధనచారి, మల్లికార్జున్, నర్సింహ్మాచారిలను ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పొనుగోటి నాగేశ్వర్‌రావు, తోకల సత్తిరెడ్డి, చింతపల్లి నర్సింహ్మా, తిరుపాల యాదగిరి, మన్నెం సైదులు, యేళ్ళ చంద్రశేఖర్, ఇబ్రహీం, పోశబోయిన సైదమ్మ, ఇమ్మడి జ్యోతి, మంజుల, నాగమణి, శ్రీవిద్య తదితరులు ఉన్నారు.

## జిల్లా అధ్యక్షున్ని కలిసిన నాయకులు

*చిట్యాల, జనవరి 21, ప్రభాతవార్త:*



భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షునిగా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డిని చిట్యాలకు చెందిన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాతో సత్కరించారు. ఈకార్య క్రమంలో పార్టీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడు మాసశ్రీనివాస్, బిజెపి జిల్లా అధికారి ప్రతినిధి, చికెలమెట్ల అశోక్, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి కన్నెబోయిన మహాలింగం, నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ గుండాల నరేష్ గౌడ్, చిట్యాల పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి గంజిగోవర్ధన్, జయారపు రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## బిజెపి నూతన జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డికి ఘన సన్మానం

**చండూరు,21జనవరి,ప్రభాతవార్త:** బిజెపి నల్లగొండ జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులై నేడు పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డిని ఆదివాకం బిజెపి పార్టీ నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు.



## నేడు ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం

*చిట్యాల, జనవరి 21, ప్రభాతవార్త:*

పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాయలంలో అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా సోమవారం రోజున శ్రీ కనకదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటి చైర్మన్ శీలా సత్యనారాయణ, ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, డైరెక్టర్లు గంజివెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ధ విమల కృష్ణమూర్తి,సాయిరెడ్డి ప్రతాప్‌రెడ్డి,జిట్టా శేఖర్ వరకాంతం నర్సిరెడ్డిలు ఆదివారం తెలిపారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలకు హాజరై విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## చిట్యాల వాసికి పుడమి సాహిత్య అవార్డు

*చిట్యాల, జనవరి 21, ప్రభాతవార్త:*



చిట్యాల వాసికి పుడమి సాహిత్య వేదిక అవార్డు లభించింది. వేదిక ఐదో వార్షికోత్సవం సందర్భంగా పుడమి మీసేవ రత్న అవార్డులను ప్రక టించారు. 32 సంవత్సరాలుగా విద్యా రంగంలో సేవ చేస్తున్నందుకు కాసుల ఆంజ నేయులు గౌడ్‌కు ఈ అవార్డును అంద జేశారు. ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ అధ్యక్షురాలు నందమూరి లక్ష్మిపార్వతి చేతుల మీదుగా ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఆంజనేయులును అభినందించారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ పున:నిర్మాణానికి విరాళం

*గుర్రంపోడ్, జనవరి 21, ప్రభాతవార్త:*



గుర్రంపోడ్ మండలంలోని కొప్పోలు గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ పున:నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన కజ్జం సుధాకర్ జ్యోతి, కజ్జం శివశంకర్ సౌమ్య, కజ్జం దినేష్ నిత్య దంపతులు రూ. 101116లు దేవాలయ కమిటికి అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ పున:నిర్మాణంలో తమ వంతు సహాయం చేయడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిరుగుడు జ్యోతి లింగారెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ బల్గూరి రమేష్‌గౌడ్, అయితగోని వెంకటేశ్వర్లు, తేలుకుంట్ల రవికుమార్, మామిడ నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*బీబీనగర్, జనవరి 21 ప్రభాతవార్త*



వారంతా చిన్ననాటి స్నేమితులు ఒకే చోట చదువుకునాన్రు. పదో తరగతి పూర్తి అయ్యాక కొంత మంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారాలు, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. 18 ఏళ్ల తర్వాత బాల్య మిత్రులు ఒక చోట కలుసుకోవడం చెప్పుకోలేని అనుభవం. కొండమడుగు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 2005-2006 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఫ్రైడ్ రిసార్ట్లో ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.సమ్మేళనం నిర్వహించడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఇందిరా, పూర్వ విద్యార్థులు కనుకబోయిన కిషోర్, కడెం కృష్ణకుమార్, బాలక్రిష్ణ, కడెం కుమార్, నరేష్, మున్నా, మహేష్, విజయకుమార్‌గౌడ్, అనిత, భార్గవి, నస్రీన్, అనూష, స్వప్న, మానస, గీత, ప్రగతి, లావణ్య, పారిజాత, కల్పన, సుమలత, అమరావతి, గణేష్ తదితరులున్నారు.

## బిఎస్‌పి మండల అధ్యక్షునిగా నర్సింగ్‌రావు

*బీబీనగర్, జనవరి 21 ప్రభాతవార్త*



బీబీనగర్ మండల బిఎస్‌పి పార్టీ మండల అధ్యక్షునిగా కొండమడుగు గ్రామానికి చెందిన రాంపల్లి నర్సింగ్‌రావు నియామకం చేస్తూ పార్టీ నియోజకవర్గ అథయ క్షులు గుండు కృష్ణగౌడ్ నియామక పత్రాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర భంగా ఆయన మాటా్లడుతూ పార్టీ బలోపేతం కోసం తనవంతు శకి్త వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తన ఎంపికకు కృషి చేసిన జిల్లా అధ్యక్షులు కనకుంట్ల పాండు, నియోజవకర్గ అధ్యక్షులు గుండు కృష్ణగౌడ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## స్థానిక సీతారామస్వామి దేవాలయం నేడు ప్రత్యేక పూజలు

*చండూరు,21జనవరి,ప్రభాతవార్త:*



అయోధ్యలో సోమవారం జరగబోయే బాలరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ప్రధాన మంత్రి పిలుపు మేరకు ఆలయాలను శుద్ధి చేస్తున్నారు. ఇందులోభాగంగా చండూరు పట్టణంలో గల శ్రీ సీతారామ స్వామి దేవాయలయం,పరిసర ప్రాంతాలను , ధ్వజ స్తంభం ఇతర ప్రాకారాలను ఆదివారం నీటితో శుద్ధి చేశారు. దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఉభయ దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం , చండూరు మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి తడకమళ్ల శ్రీధర్,పట్టణ గౌడ సంఘం ఉపాధ్యక్షులు పందుల సత్యం గౌడ్, దుర్గామాత ఉత్సవ కమిటి సభ్యులు కొలుగూరి రాంగోపాల్ సాగర్, నల్ల సత్యనారాయణ, చెరుపల్లి వెంకటేశం, భక్తాంజనేయ భజన సంఘం అధ్యక్షులు కొంపల్లి అచ్చాలు, రాపోలు సత్తయ్య, దళిత సంఘం జిల్లా నాయకులు ఇరిగి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ క్యాన్సర్ గడ్డలను తొలగించిన సంజీవని వైద్యబృందం

*దేవరకొండ,21జనవరి,ప్రభాతవార్త:*



డిండి మండలం కొట్ట తండాకు చెందిన మంగ్లీ అనే మహిళ గత కొద్దిరోజులుగా దగ్గు, కడుపునొప్పితో తీవ్ర అస్వస్థతకు గురికాగా, కుటుంబ సభ్యులు దేవరకొండలోని సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ కృష్ణను సంప్రదించారు.మంగ్లీకి సంబందిత పరీక్షలు నిర్వహించి కిడ్నీ క్యాన్సర్‌గా గుర్తించారు. అనంతరం అనుభవజ్ఞులైన డాక్టర్ల పర్యవేక్షణలో లాప్రోస్కోపి నిర్వహించి కిడ్నీ నుండి గడ్డలను తొలగించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్షమంగా మంగ్లీ బయటపడినందుకు కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేసి ,డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు.మారుమూల ప్రాంతమైన దేవరకొండ పట్టణంలోకూడా పెద్ద పెద్ద నగరాలకు ఏమాత్రం తీసిపోకుండా అత్యంత ఆధునిక వైద్యవిధానాలను అనుసరిస్తూ అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందిసూనత పేద ప్రజలపాలిట సంజీవనిలా మన్ననలు పొందుతున్నందుకు ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణను అభినందించారు. ఈ ఆపరేషన్‌లో డాక్టర్‌లు వినయ్, యుగంధర్‌రెడినడ, జవహర్, వైద్య సిబ్బంది నాగ, నందు, శాంతి, శివ , తదితరులు పాల్గొన్నారు.

# రామాలయానికి పాదయాత్రగా కదిలిన భక్తులు

నార్కట్‌పల్లి, జనవరి 21 ప్రభాతవార్త

ఇటీవలి నిర్మితమైన స్వర్ణగిరి శ్రీ పట్టాభి రామాలయంలో ఈ నెల 22 న అయోధ్యలో శ్రీ రమజన్మభూమిలో నిర్మితమవుతున్న రామాలయంలో శ్రీరామలల్లా విగ్రహ ప్రాణప్రతిష్ఠ రోజునే అదే ముహూర్తంలో ఇక్కడి ఆలయంలో నూతన శిఖర మరియు ధ్వజస్తంభ ప్రతిష్ఠ, స్వామి వారికి అభిషేకాది పూజలు, పక్కనే ఉన్న మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజార్చనలు నిర్వహించనున్న సందర్భంగా ఆలయ చైర్మన్ ఉండ్ర లింగారెడ్డి భాగ్యమ్మలు నార్కట్‌పల్లి నుండి భక్తులతో కూడి స్వర్ణగిరివరకు పాదయాత్రగా కదిలారు.యాదాద్రి ఆలయ మాజి అర్చకులు కారంపూడి లక్ష్మీనర్సింహాచార్యుల ఆధ్వర్యంలో ఈ నెల 20 నుండి 22 వరకు ప్రతిష్ఠా మహోత్సవాలను అత్యంత వైభవంగా శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.హిందువుల చిరకాల కల సాకారమవుతున్న వేళ మనం అయోధ్యకు వెళ్ళలేకపోయినా మన దగ్గర ఉన్న రామాలయంలో రాములవారి సేవలో తరించాలని ఆలయ చైర్మన్ దంపతులు కోరారు.సోమవారం పనిర్వహించే కార్యక్రమాలలో భాగంగా



ఉదయం కళ్యాన్యాస హోమం, మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు వృషభ లగ్నమున శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి దేవస్థాన శిఖర, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, శ్రీ గోదా రంగానాయక శాంతి కళ్యాణ మహోత్సవములు అనంతరం అన్నప్రసాద వినియోగ కార్యక్రమాలను చేపడుతున్నట్లు వారు తెలిపారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

### యువత క్రీడల్లో రాణించాలి - చల్లా తేజ

నార్కట్‌పల్లి, జనవరి 21 ప్రభాతవార్త



క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని,శారీరిక, మానసిక ధృఢత్వాన్ని పెంపొందిస్తాయని, యువత ముఖ్యంగా క్రడల్లో రాణించాలని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా తేజ అన్నారు. ఆదివారం మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామ యువత ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంటు పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువ క్రీడాకారులతో కలిసి కొంత సేపు క్రికెట్ ఆడి వారికి ఉత్తేజాన్ని కలిగించారు. క్రీడాకారులకు క్రికెట్ కిట్లను అందజేసి ప్రోత్సహించారు.అనంతరం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న దాసరి వెంకన్నను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి పరామర్శించారు.

# మండల వాసికి విద్యారత్న అవార్డు

### హర్షం వ్యక్తం చేసిన పలువురు సాహితీ వేత్తలు

నార్కట్‌పల్లి, జనవరి 21 ప్రభాతవార్త

వివిధ రంగాలలో విశిష్ట కృషి చేసిన వారికి పుడమి సాహితీ వేదిక ఆధ్వర్యంలో అవార్డులు అందజేసి ఘనంగా సన్మానించారు.పుడమి సాహితీ వేదిక జాతీయ అధ్యక్షులు డా॥చిలుముల బాలరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన విద్యావేత్త , విశ్రాంత ఉపాధ్యాయులు రాధారపు భిక్షపతికి "విద్యారత్న" అవార్డుతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ చైర్ పర్సన్ నందమూరి లక్ష్మీ పార్వతీ , మాజీ మంత్రివర్యులు గుత్తా మోహన్ రెడ్డిల చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు.రాధారపు భిక్షపతి చేసిన, చేస్తున్న కృషికి సరైన గుర్తింపు లభించిందని మండలానికి చెందిన పలువురు సాహితీ వేత్తలు హర్షం వ్యక్తం చేశారు.జనభారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు చొల్లేటి బ్రహ్మాచారి, సభ్యులు దాసోజు జ్ఞానేశ్వరాచారి, పెరుమాళ్ళ ఆనంద్, నర్రా ప్రవీణ్ రెడ్డి, నడింపల్లి వెంకన్న, చొక్కోళ్ళ పుష్పగిరి, ఏలూరి వెంకటేశ్వర్లు,



భాషపాక రవికుమార్ తదితరులు ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# పిఎసిఎస్ డైరెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఉషయ్య

నార్కట్‌పల్లి, జనవరి 21 ప్రభాతవార్త



పిఎసిఎస్ డైరెక్టరు గడుసు శేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలలో నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య , యల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డితో కలిసి పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించి తినిపించారు.కార్యక్రమంలో మండల, గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు, గ్రామస్థులు యువత పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# పూజారి ఇంట్లో దొంగతనం బంగారం నగదు చోరీ

నార్కట్‌పల్లి, జనవరి 21 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీశ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రధానార్చకులు నిడిగెండ భగవాన్ శర్మ ఇంటిలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి బంగారము నగదు ఎత్తుకుపోయారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భగవాన్ శర్మ తన కుటుంబ తో కలిసి శనివారం శ్రీశైలం స్వామి వారి దర్శనానికి ఇంటికి తాళాలు వేసి వెళ్ళారు.అయితే ఇదే అదునుగా కొందరు దుండగులు తాళాలు పగులగొట్టి, బీరువా తాళాలు కూడా పగులగొట్టి వస్తువులన్నీ చిందరవందరగా పడవేసి బంగారము నగదు ఎత్తుకుని వెళ్ళారు.ఇదిలా ఉండగా సాయంకాలం వారి ఇంటి పని మనిషి బాలమ్మ ఎప్పటిలాగే పని చేయడానికి వచ్చి చూసేసరికి తాళం పగలగొట్టి ఉండడం గమనించి ఇంటి యజమానికి సమాచారం అందించగా వారు హుటాహుటిన తిరిగివచ్చి అన్ని వస్తువలను పరిశీలించగా రెండు తులాల బంగారం, కొంత నగదు కనిపించడంలేదని పోలీసులకు సమాచారం అందజేయగా ఏఎస్సై నర్సిరెడ్డి క్లూస్ టీం సహాయంతో దుండగుల ఆచూకీ తెలిపే ఆధారాలకోసం తనిఖీ చేయించారు.భగవాన్ శర్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పేటలో ఆధ్యాత్మిక శోభ

### ప్రత్యేక కార్యక్రమాలకు సిద్ధమౌతున్న ఆలయాలు

### రామసేతు జెండాలు పంపిణీ

అశ్వారావుపేట రూరల్, జనవరి 21 ప్రభాతవార్త:

అఖండ భారతావని ఎదురు చూస్తున్న అద్భుత ఘట్టం 500 ఏళ్ళ నాటి నిరీక్షణకు జరపబడుతున్న అయధ్య శ్రీరామ జన్మభూమి శ్రీబాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం అశ్వారావుపేటలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన అక్షింతలు ఇప్పటికే హిందుబంధువుల కుటుంబాలకు చేరుకోవడం జరిగింది. కాగా పట్టణంలోని రామాలయం, ఆంజనేయ స్వామి దేవాలయం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంతో పాటు హిందు స్మశాన వాటిక వద్ద గల శివుని విగ్రహాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. రామాలయం కాషాయ జెండాలను నింపారు. హిందు సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీరామ సేతు జెండాల పంపిణీ కార్యక్రమాన్ని జై శ్రీరామ్ నినాదాలతో భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. ఇదిలా ఉండగా శ్రీరాముని ప్రతిష్ఠ పురస్కరించుకొని స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 108 శ్రీరామ నామాలు వ్రాసేందుకు ఏర్పాట్లు, అయోధ్యల జరిగే కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఎల్ఇడి స్క్రీన్ ఏర్పాటు చేశారు. అదే విధంగా రామనామ జపం, హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు పాల్గొని కార్యమాలను విజయవంతం చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని దేవస్థాన కమిటీ కోరింది.

# ఇరిగేషన్‌పై మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్‌రెడ్డి సమీక్ష

మునుగోడు జనవరి 21 ప్రభాతవార్త

మునుగోడు నియోజకవర్గంలోని ఇరిగేషన్‌పై యాదాద్రి భువనగిరి, నల్లగొండ జిల్లాల ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న ధర్మారెడ్డి కాలువ, బునాదికాలువ, పిల్లాయిపల్లికాలువల సమస్యలపై, వాటి పరిష్కారాలపై సుదీర్ఘంగా చర్చ జరిపారు. నల్లగొండ జిల్లా పరిధిలో భారీ నీటిపారుదల ప్రాజెక్టులు శివన్నగూడెం(చర్లగూడెం),కిష్టరాంపల్లి (లక్ష్మణపురం) ప్రాజెక్ట్ పనులు ఎలా ఉన్నాయి. ఈ రెండు ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు సరైన పరిహారం అందిందా.. ఇంకా ఏమైనా పెండింగ ఉందా..ఆర్ అండ్ ఆర్‌ప్యాకేజీకి సంబంధించిన విషయాలపై చర్చించారు. సమస్యల పరిష్కారానికి భూనిర్వాసితుల సమస్యలపై అధికారులకువలు సూచనలు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో యాదాద్రి భువనగిరి, నల్లగొండ జిల్లాల ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

